www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:30, శనివారం, 18.11.2023



## బీఆర్ఎస్ బరాబర్ సెక్యులర్ పార్టీ..

- ప్రతి ఒక్కొ ఆలోచించి ఓటేయండి
- లేకపోతే ఐదేండ్లు మీరే నష్టపోతరు..
- బీఆర్ఎస్అధినేత, సీఎం కేసీఆర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ దూకుడు కొనసాగుతోంది. ప్రతిరోజూ మూడు నాలుగు సభలతో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు గులాబీ బాస్. ఏం చెప్పాలనుకున్నారో.. సూటిగా సింపుల్‌గా చెబుతూ ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు. అయితే కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్ ప్రజా ఆశీర్వాద సభల్లో అనేక కొత్త అంశాలను టచ్ చేశారు. బీఆర్ఎస్.. వందకు వందశాతం సెక్యులర్ పార్టీ అన్నారు కేసీఆర్. తెలంగాణలోని అన్ని మతాలు, అన్ని కులాలు కలిసిమెలిసి సంతోషంగా ఉండాలన్నదే తన లక్ష్యమన్నారు. మతం పేరుతో రాజకీయాలుచేసే బీజేపీకి, కర్ఫ్యూలతో కల్లోలం సృష్టించే కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాలన్నారు. లేదంటే తెలంగాణ రాష్ట్రం ఆగమాగం అవుతుందని హెచ్చరించారు కేసీఆర్. రైతులు, కరెంట్, ధరణి... ప్రతి సభలోనూ ఈ మూడు అంశాలనే ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు గులాబీ బాస్. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే,

..మిగతా 2 లో



## అభయ హస్తం

### కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

- ఆరు గ్యారంటీలతో పాటు 36 అంశాలు..
- అదనంగా జాబ్ క్యాలెండర్

..మిగతా 2 లో

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. శుక్రవారం మధ్యాహ్నం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల హామీల బుక్‌లెట్ 'అభయ హస్తం'ను విడుదల చేశారు. ఆరు గ్యారెంటీల్ని కలిపేసుకుని 37 ప్రధానాంశాలతో.. అనుబంధ మేనిఫెస్టో పేరిట జాబ్‌క్యాలెండర్‌లో మరో 13 అంశాల్ని చేర్చి.. మొత్తం 42 పేజీలతో అభయ హస్తం ఉంది. ఈ విడుదల కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంఛార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి,శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



### నిరుద్యోగ యువతకు ఆశల వల!

- కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యోగాల భర్తీ వివరాలు
- గ్రూప్ 1,2,3,4 పరీక్ష తేదీలు ఖరారు!

..మిగతా 2 లో



## బీఆర్ఎస్, బీజేపీలను ఓడించడమే లక్ష్యం

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ
- ఒకే రోజు 5 నియోజక వర్గాల్లో ప్రచారం
- 'హస్తం' పార్టీ అభ్యర్థుల్లో ఫుల్ జోష్

..మిగతా 2 లో



## నేడు అమిత్‌షా రాక

- మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేటకు
- అక్కడి నుంచి గద్వాల, నల్లగొండ, వరంగల్ సభలకు..
- ఆపై ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాలతో భేటీ

## తెలంగాణ కాంగ్రెస్ ఇయ్యలే..

- ఆ పార్టీ మెడలు వంచి ప్రజలు సాధించుకున్నరు
- 'హస్తం' పార్టీని తెలంగాణ ప్రజలు క్షమించరు
- చిదంబరం వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫైర్
- నేడు సాయంత్రం 6 గంటలకు మేనిఫెస్టో
- ఇంటింటికీ చేరేలా కార్యాచరణ



..మిగతా 2 లో



## కాంగ్రెస్‌పార్టీలో చేరిన రాములమ్మ

- ఎన్నికలకు ముందు హస్తం పార్టీలో జోష్
- ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ గూటికి..

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో అసెంబ్లీ సందడి నెలకొంది..పోలింగ్‌కు సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన పార్టీలన్నీ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఎలాగైనా అధికారంలోకి రావలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ సైతం.. ఆరు గ్యారెంటీల హామీలతో ప్రజల్లోకి వెళ్తోంది. అంతేకాకుండా.. మేనిఫెస్టోను సైతం విడుదల చేసింది. ఓ వైపు రాష్ట్ర నేతలు.. మరోవైపు జాతీయ నేతలు రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంకగాంధీ.. కూడా ప్రచారంలో పాల్గొంటూ కాంగ్రెస్ ను గెలిపించాలని కోరుతున్నారు. ఈ తరుణంలో ఇటీవల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కి రాజీనామా చేసిన విజయశాంతి.. కాంగ్రెస్ లో చేరారు. శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో విజయశాంతి కాంగ్రెస్ లో చేరారు. ఆమెకు పార్టీ కండువా కప్పి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే పార్టీలోకి ఆహ్వానించారు. తాజ్‌కృష్ణాలో ఖర్గేతో భేటీ అయిన విజయశాంతి.. పలు విషయాలపై చర్చించారు.

## కాంగ్రెస్‌ను నమ్ముకుంటే గుండెపోటే

- కర్ణాటక ప్రజలు చేసిన తప్పునకు ఇప్పుడు బాధపడుతున్నారు
- ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ ఒక్కసారి కూడా వెళ్లలేదు
- మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై మంత్రి హరీశ్ రావు తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆరు నెలల క్రితం కర్ణాటక ప్రజలు చేసిన తప్పునకు.. ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. ఆరు నెలల క్రితం కన్నడ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడేమో నరకం చూపిస్తున్నారని విమర్శించారు. ఆ రాష్ట్రంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ .. ఎన్నికల తర్వాత ఒక్కసారిగా కూడా వెళ్లలేదని వ్యాఖ్యానించారు. ఢిల్లీ నేతల హామీలను నమ్ముకుంటే మోసపోతారని రాష్ట్ర ప్రజలకు సూచించారు. కర్ణాటక ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. ఇప్పటివరకు ఇవ్వలేదని హరీశ్ రావు అన్నారు. కర్ణాటకలో ఉన్న పథకాలకే కోత పెడుతున్నారని అక్కడ రోడ్లు వేయడానికే డబ్బులు లేవని డీకే శివకుమార్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో కర్ణాటక దివాలా

..మిగతా 2 లో





## హారతి పళ్లెంలో డబ్బులు

### మంత్రి సత్యవతి రాథోడ్ పై కేసు నమోదు

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్ స్టేషన్‌లో మంత్రి సత్యవతి రాథోడ్ పై కేసు నమోదైంది. ఓటర్లను ప్రలోభపెట్టారంటూ ఎఫ్ఎస్టీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గూడూరు మండలం కొంగరగిద్దలో బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్‌కు మద్దతుగా సత్యవతి రాథోడ్ ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రికి స్థానికులు ఘనస్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లు మేళ తాళాలతో ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళలు సత్యవతి రాథోడ్ కు మంగళహారతి ఇచ్చారు. ఈ క్రమంలో మంత్రి హారతి పళ్లెంలో నాలుగు వేల రూపాయలు వేశారు. ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం.. ఈ విషయాన్ని గమనించింది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మంత్రి రూ.4వేలు మహిళలకు ఇచ్చారంటూ వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎఫ్ఎస్టీ సభ్యుడు మురళీ మోహన్ ఫిర్యాదు మేరకు గూడూరు పోలీసులు మంత్రిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని విడుదల చేశారు. దీనిపై మంత్రి సత్యవతి రాథోడ్ ఇప్పటి వరకు స్పందించలేదు.

## 'ధరణి'తో భారీ కుంభకోణం..

- 'కాళేశ్వరం' కంటే కూడా పెద్దది.. రెవెన్యూ రికార్డులు మార్చేశారు
- బీఆర్ఎస్ ది ఒక దొంగ ప్రభుత్వం.. బీజేపీ ప్రభుత్వంలో విచారణ జరుపుతాం
- బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్ చార్జి ప్రకాశ్ జవదేకర్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరుతో భారీ కుంభకోణం చేపట్టిందని, ఇది కాళేశ్వరం కంటే పెద్ద కుంభకోణమని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్ చార్జీ ప్రకాశ్ జవదేకర్ ఆరోపణలు చేశారు. సోమాజిగూడలోని బీజేపీ మీడియా సెంటర్ లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అతిపెద్ద మోసం ఇదని, లక్షల మంది రైతులు ధరణి కారణంగా తమ విలువైన భూమిని కోల్పోయారని ఆయన మండిపడ్డారు. కానీ ప్రభుత్వం ధరణిని సర్వరోగ నివారిణి అని గొప్పగా ప్రచారం చేసుకుంటోందని విరుచుకుపడ్డారు. గ్రామాల్లో రెవెన్యూ రికార్డులను నిర్వహించాల్సిన వీఆర్వోల వ్యవస్థను లేకుండా చేయడం ద్వారా గ్రామాల్లోని భూరికార్డులను ప్రభుత్వం తీసేసుకుని ఎవరికీ ఈ రికార్డులు అందకుండా చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ధరణిలో రెవెన్యూ రికార్డులను మార్చేసి పట్టేదార్, పొసెషన్(అనుభవదారు)ల స్థానంలో.. బినామీ, అక్రమంగా చొరబాటుదారు అని పేర్లు చేర్చారని ఆయన ఫైరయ్యారు. మొదట్లో ఈ రికార్డులను ఆధునీకరించే ప్రక్రియను టీసీఎస్ కంపెనీకి అప్పగించారని, మొదటి 3 నెలలు ఈ రికార్డులను పద్ధతిగా నిర్వహించిన టీసీఎస్ కంపెనీ ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడితో విధులనుంచి తప్పుకుందన్నారు. టీసీఎస్ కంపెనీ తప్పుకున్న

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharathi.com
vishalabharathi Telugu Daily


# కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రధానాంశాలు

- వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంట్
- తెలంగాణ ఉదమ్యకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం.. గౌరవ భృతి
- తొలి కేబినెట్‌లో మెగా డీఎస్సీ
- మహిళా సంఘాలకు పావలా వడ్డీకే రుణాలు
- గ్రామ వార్డు సభ్యులకు గౌరవ వేతనం
- రేషన్ డీలర్లకు రూ. 5 వేల గౌరవ వేతనంతో పాటు కమీషన్
- ప్రతి ఏటా రైతు భరోసా
- రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు
- వరి క్వింటాలుకు రూ.500 బోనస్
- వ్యవసాయ కూలీలకు ఏడాది రూ.12,000
- ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్
- చేయూత పించన్ రూ. 4,000
- ఇల్లు లేని వారికి ఇంటి స్థలానికి రూ.5 లక్షలు
- విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు
- కాళేశ్వరం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ
- మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2,500 ఖాతాలోకి
- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- విద్యార్థులకు ఫ్రీ ఇంటర్నెట్
- వైద్య రంగం బడ్జెట్ పెంపు
- ధరణి పోర్టల్ రద్దు.. ఆ స్థానంలో భూమాత పోర్టల్
- రేషన్ ద్వారా సన్న బియ్యం
- ఆర్టీసీ విలీన ప్రక్రియ పూర్తి చేయడం
- రూ. 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి
- ఎన్నారై సంక్షేమ బోర్డు
- దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్
- ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- ప్రతీ మండలంలోనూ తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్.
- చేయూత పెన్షన్ రూ.4వేలు
- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెల ఖాతాలో రూ.2500
- రూ.500లకే గ్యాస్ సిలిండర్
- నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్ట్ ప్రయోగం
- ఖమ్మం, ఆదిలాబాద్ నూతన విశ్వవిద్యాలయాలు
- కొత్త రేషన్ కార్డులు జారీ
- ప్రతీ ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.12వేల సాయం
- పోటీ పరీక్షలకు ఫీజు రద్దు
- సీఎం కార్యాలయంలో ప్రతీరోజు ప్రజా దర్బార్.. ఇలా ఇంకా ఉన్నాయి..

**ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు ఇవే..**

**1. మహాలక్ష్మి**

మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఆర్థిక సాయం రూ.500కే వంటగ్యాస్ సిలిండర్

- మహిళలకు రాష్ట్ర మంతటా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

**2. రైతు భరోసా**

- రైతులకు, కౌలు రైతులకు ఏటా ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి సాయం. రైతుకూలీలకు, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం.
- వరి పంటకు మద్దతు ధర కల్పించడంతోపాటు రూ 500 బోనస్ అందజేత

**3. గృహ జ్యోతి**

- రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా

**4. ఇందిరమ్మ ఇళ్లు**

- ఇల్లు లేని ప్రతి కుటుంబానికీ ఇంటిస్థలం. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం
- అదనంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటిస్థలం అందజేత.

**5. యువవికాసం**

విద్యార్థులకు విద్య భరోసా కార్డు అందజేత. రూ.5 లక్షల వ్యయ పరిమితితో, వడ్డీ రహిత ఆర్థిక సహాయక కార్డు అందజేసి కాలేజీ ఫీజులు, కోచింగ్ ఫీజులు, విదేశీ చదువుల ఫీజులు, విదేశీ ప్రయాణ ఖర్చులు, ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు మరియు స్టడీ మెటీరియల్స్ కొనుగోలు, హాస్టల్ ఫీజులు, ల్యాప్‌టాప్, పరీక్ష ఫీజులు, పరిశోధన పరికరాలు, స్కిల్ డెవల్‌పమెంట్ కోర్సులు, ఇతర విద్యా సంబంధిత చెల్లింపులు చేసుకొనేలా సదుపాయ కల్పన.

ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు.

**6. చేయూత**

ప్రతి నెలా రూ.4 వేల చొప్పున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు, డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ రోగులకు పింఛన్ల అందజేత. పేదలకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా వర్తింపు అనంతరం టీపీసీసీ చీఫ్‌రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణ కాంగ్రెస్ కు ఈ ఎన్నికల మేనిఫెస్టోనే భగవద్గీత.. ఖురాన్.. బైబిల్.. సర్వమతాలకు, తెలంగాణ ప్రజలకు ఈ మేనిఫెస్టో అంకితం చేస్తున్నాం. కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. పదేళ్లు అవకాశం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని దివాళా తీయించారు. నమ్ముకున్న వారికి ద్రోహం చేశారు... పదేళ్లలో ఒక అహంకారపూరిత పాలనను తెలంగాణ ప్రజలు చవిచూశారు వెనక్కి తిరిగి చూసుకుంటే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు ప్రజల పరిస్థితి ఉంది.. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ స్ఫూర్తి నింపారు. తెలంగాణలో కాంగ్రెస్ తుపాను రాబోతోంది మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలు ముందుకొచ్చారు. కేసీఆర్ కు గుణపాఠం చెప్పేందుకు ముందుకొస్తున్నారు.. కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వాలన్న ఆలోచనతో ప్రజలు ఉన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయి' అని అన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీలను ఓడించడమే లక్ష్యం

- కాంగ్రెస్అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ
- రాష్ట్రంలో సుడిగాలి పర్యటన..
- ఒకే రోజు 5 నియోజక వర్గాల్లో ప్రచారం
- 'హస్తం' పార్టీ అభ్యర్థుల్లో ఫుల్ జోష్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణలో ముందుగా బీఆర్ఎస్ సర్కార్‌ను, ఆ తర్వాత దేశంలో బీజేపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించటమే కాంగ్రెస్ లక్ష్యమని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ కొట్టిన దెబ్బతో తెలంగాణవైపు చూసే పరిస్థితి లేకున్నా బీఆర్ఎస్‌ను బీజేపీ వెనకుండి నడిపిస్తోందన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల పరిధిలో సుడిగాలి పర్యటనలు చేసిన రాహుల్ గాంధీ కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని పునరుద్ఘాటించారు.

**క్యాడర్‌లో ఫుల్‌జోష్..**

రాహుల్ పర్యటన తెలంగాణ కాంగ్రెస్‌లో జోష్ నింపుతోంది. ఒకేరోజు ఐదు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేస్తూ..బీఆర్ఎస్, బీజేపీలపై విరుచుకుపడ్డారు. ఆరు గ్యారంటీలు, ఉచిత పథకాలతో తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు రాహుల్‌గాంధీ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతల పర్యటనలతో తెలంగాణలో ఎన్నికల ప్రచారం ముమ్మరం అందుకుంది. ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేశారు. భద్రాద్రి కొత్తగూడెంజిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలం అంబేద్కర్ సెంటర్లో జరిగిన రోడ్‌షోలో రాహుల్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలు దగాకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో వందలకోట్లు దోచుకున్నారని విమర్శించారు. కేసీఆర్ ఇంట్లో తప్ప 24గంటల కరెంట్ ఎక్కడా రావడం లేదన్నారు. కాంగ్రెస్ తుఫాన్ వస్తోందని.. కేసీఆర్‌కు అర్థమైందన్నారు.అధికారంలోకి వచ్చాక.. ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు రాహుల్. "కేసీఆర్ ఇంట్లో తప్ప 24గంటల కరెంట్ ఎక్కడా రావడం లేదు. కేసీఆర్ ఇంట్లో నుంచి బయటకు రావడం తక్కువ కాబట్టి రాష్ట్రమంతా కరెంట్ వస్తుందని అనుకుంటున్నారు. ఇక్కడి రైతులకు మేం 24 గంటల కరెంట్ ఇస్తాం. తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్ వస్తోందని.. కేసీఆర్‌కు అర్థమైంది" అని రాహుల్ పేర్కొన్నారు.పినపాక నియోజకవర్గం నుంచి రాహుల్‌గాంధీ నేరుగా వరంగల్‌జిల్లా నర్సంపేటలో జరిగిన కార్నర్ మీటింగ్‌కి వచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటేనని ఆరోపించారు రాహుల్‌గాంధీ. తెలంగాణలో బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తోందని, పార్లమెంట్‌లో బీజేపీకి బీఆర్ఎస్ సపోర్ట్ చేస్తోందని రాహుల్ మండిపడ్డారు.

"తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటే. తెలంగాణలో బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తోంది. పార్లమెంట్‌లో బీజేపీకి బీఆర్ఎస్ సపోర్ట్ చేసింది. కాంగ్రెస్ ఎక్కడైతే ఎన్నికల్లో నిలబడుతుందో అక్కడ ఎంఐఎం పోటీ చేస్తుంది. ఈ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే జరుగుతోంది..కాంగ్రెస్ విజయం ఖాయం" అన్నారు రాహుల్.

ఇక వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో రాహుల్‌గాంధీ పాదయాత్ర సాగింది. వరంగల్ హెడ్ పోస్టాఫీస్ నుంచి పోచమ్మ మైదాన్ వరకు రాహుల్ పాదయాత్ర చేశారు. చౌరస్తా, మండిబజార్ మీదుగా యాత్ర సాగింది. తర్వాత పోచమ్మ మైదాన్ దగ్గర కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. వరంగల్ నుంచి హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పర్యటించారు. రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. మొత్తానికి రాహుల్ సుడిగాలి పర్యటనతో హస్తంపార్టీనేతల్లో జోష్ పెరిగింది.

**ప్రగతి భవన్‌కాదు.. ప్రజాపాలన భవన్**

తెలంగాణలో కాంగ్రెస్ విజయం తథ్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ విజయం.. ప్రజల తెలంగాణతో స్వర్ణ యుగానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడుతూ రాహుల్ ట్వీట్ చేశారు. శుక్రవారం రాష్ట్రంలో పర్యటించిన రాహుల్ గాంధీ పినపాక, నర్సంపేట, వరంగల్ ఈస్ట్, నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రగతిభవన్‌కు 'ప్రజా పాలన భవన్' అని పేరు మారుస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఆ భవన్ తలుపులు 24 గంటలు ప్రజల కోసం తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను 72 గంటల్లో పరిష్కరిస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులందరూ క్రమం తప్పకుండా ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తారని ప్రకటించారు. జవాబుదారీతనం, పారదర్శకత కోసం ప్రజా తెలంగాణ నిర్మాణం కోసం ప్రజలంతా తమతో చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

# నిరుద్యోగ యువతకు ఆశల వల!

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో కాంగ్రెస్ తాజాగా మేనిఫెస్టో విడుదల చేసిన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన విడుదల చేసిన ఈ మేనిఫెస్టోను అభయహస్తం పేరుతో విడుదల చేసింది. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రభుత్వ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఒక్క రూపాయి కూడా అప్లికేషన్ ఫీజు కట్టవలసిన అవసరం లేదని మేనిఫెస్టోలో పేర్కొంది. తాజా మేనిఫెస్టోలో జాబ్ క్యాలెండర్ కూడా కాంగ్రెస్ ప్రకటించింది. అందులో గ్రూప్ 1, 2, 3, 4 పరీక్ష నిర్వహణ తేదీలను సైతం ప్రకటించింది. గ్రూప్ 1 నోటిఫికేషన్ ఒక్కసారి విడుదల చేస్తామని, గ్రూప్ 2, 3, 4 నోటిఫికేషన్లు మాత్రం రెండు విడతలుగా విడుదల చేస్తామని తెల్పింది. అలాగే గ్రూప్స్‌తో పాటు 13 విభాగాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగాలను సైతం భర్తీ చేస్తామని నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ క్రమంలో గ్రూప్స్ పరీక్షల తేదీలు, నోటిఫికేషన్లు విడుదల చేసే తేదీలు, కానిస్టేబుల్ పరీక్షల నోటిఫికేషన్ తేదీలను కూడా ప్రకటించింది. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం.. ఉద్యోగాల నోటిఫికేషన్లు.. అవి వెలువడే తేదీలు ఇలా.. వచ్చే ఏడాది మార్చి 1వ తేదీన, డిసెంబర్ 15వ తేదీన కానిస్టేబుల్ పోస్టులతో పాటు ఇతర యూనిఫామ్ జాబ్‌ల నోటిఫికేషన్ విడుదల చేస్తామని పేర్కొంది

**గ్రూపు-1 ఉద్యోగాల కోసం 2024 ఫిబ్రవరి 1న నోటిఫికేషన్ విడుదల**

**గ్రూపు-2 ఉద్యోగాల నోటిఫికేషన్ 2024 ఏప్రిల్ 1న విడుదల**

**గ్రూపు-3 నోటిఫికేషన్ జూన్1, డిసెంబరు 1న రెండు విడతలగా విడుదల**

**గ్రూపు-4 నోటిఫికేషన్ జూన్ 1, డిసెంబరు 1న రెండు విడతలుగా విడుదల**

కాగా తెలంగాణలో నవంబర్ 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు తాయిలాలను ఆశ చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ రోజు విడుదల చేసిన కాంగ్రెస్ మేనిఫెస్టోలో నిరుద్యోగ యువత ఓట్లను ఆకర్షించేందుకు ఇలా ఉద్యోగ ప్రకటనలకు సంబంధించిన అంశాలను మేనిఫెస్టోలో ప్రకటించింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే టీఎస్పీయస్సీ ప్రక్షాలన చేయడంతో పాటు వరుస ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని హామీలు ఇస్తోంది.

# 'ధరణి'తో భారీ కుంభకోణం..

**మొదటిపేజీ తరువాయి**

అనంతరం ఐఎల్ఎఫ్ఎస్ అనే మరో కంపెనీకి అప్పజెప్పారన్నారు. ఆ కంపెనీ కూడా దివాళా తీసిన తర్వాత.. కేంద్రప్రభుత్వం ఇచ్చిన సాఫ్ట్‌వేర్‌ను టెర్రాసీఐఎస్ అనే మరో కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పిందని ఆయన పేర్కొన్నారు. ఈ టెర్రా సీఐఎస్ కంపెనీ మనుగడ ప్రశ్నార్థకంగా ఉందని ఆయన పేర్కొన్నారు. దీంతో భారీమొత్తంలో భూరికార్డులు తారుమారయ్యాయని ఆరోపణలు వచ్చాయన్నారు. ఓ విదేశీ కంపెనీ రూపొందించిన యాప్ ధరణిలోని డిజిటల్ ప్రాపర్టీ డాక్యుమెంట్‌స్‌ను యాక్సెస్ చేసినట్లు సమాచారం ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. వివిధ కోడ్ల సీక్వెన్షియల్ స్కానింగ్ ద్వారా ధరణి డేటాను పరిశీలించారని తెలిసిందని ఆయన బాంబు పేల్చారు. ప్రభుత్వ డేటాను ఓ ప్రైవేట్ కంపనీ మైనింగ్ చేయడం సాధ్యం కాదనే విషయం అందరికీ తెలిసిందేనని, కానీ తెలంగాణలో మాత్రం దీనికి విరుద్ధంగా ప్రభుత్వ కీలక డేటాను ఓ ప్రైవేటు కంపెనీ మైనింగ్ చేసిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న సీఏఆర్‌డీ సాఫ్ట్‌వేర్ కు బదులుగా.. ధరణి కి ఓ కొత్త సాఫ్ట్‌వేర్ ను డెవలప్ చేశారని ఆయన ఆరోపణలు చేశారు. దీని కారణంగా చాలా సర్వే నెంబర్లు మిస్ అయ్యాయని ఆయన తెలిపారు. 10 లక్షల నుంచి 15 లక్షల నోషనల్ (పట్టాలేనివి) ఖాతాలు ఉన్నాయన్నారు. లక్షల ఎకరాలు ప్రొహిబిషన్ కింద చూపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే.. ధరణి భూ కుంభకోణంపై విచారణ జరుపుతామని ప్రకాశ్ జవదేకర్ స్పష్టంచేశారు. కాళేశ్వరం, ధరణి రెండు భారీ కుంభకోణాలని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ది దొంగ ప్రభుత్వమని ఆయన మండిపడ్డారు. ప్రజలను మోసం చేసినందుకు శిక్ష అనుభవించాల్సిందేనని పేర్కొన్నారు. ధరణిలో ఉన్న లోపాలపై ఎటువంటి ఫిర్యాదులు అధికారులు తీసుకోవం లేదని, అందుకోసం బీజేపీ ఈమెయిల్, వాట్సాప్ ల ద్వారా ధరణి బాధితుల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. బాధితులు bjp@gmail.com dharanicomplaints.bjp@gmail.com, లేదా 9391936262, 7330861919 నెంబర్లకు వాట్సాప్ ల ద్వారా ఫిర్యాదు చేస్తే అలాంటి వారికి బీజేపీ సర్కార్ వచ్చాక న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్‌ను నమ్ముకుంటే గుండెపోటే

**మొదటిపేజీ తరువాయి**

తీసిందని వ్యాఖ్యానించారు.

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో 350 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్ రావు తెలిపారు. వెన్నుపోటు కాంగ్రెస్‌ను నమ్ముకుంటే.. గుండెపోటు గ్యారెంటీ అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమాన్ని చిన్నది చేసేలా కాంగ్రెస్ నాయకుడు చిదంబరం మాట్లడారని మండిపడ్డారు. చిదంబరం చెప్పిన సారీ.. అణుబాంబు వేసిన అమెరికా.. జపాన్కు సారీ చెప్పినట్లుందని ఎద్దేవా చేశారు. నేను రైతును అని గర్వంగా చెప్పుకునే స్థితికి తెలంగాణను కేసీఆర్ తీసుకొచ్చారని హరీశ్రావు అన్నారు. కర్ణాటకలో రైతుబంధు ఇవ్వడం లేదని.. తెలంగాణలో అమలు అవుతుందని చెప్పారు. నవంబర్ 19న ఇండియా మూడో సారి వరల్డ్కప్ కొడుతుందని.. అదే విధంగా రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయమని జోస్యం చెప్పారు. కర్ణాటకలోని గ్రామాల్లో నీళ్లు రావడం లేదని.. తెలంగాణలో ప్రతి పల్లెలోను నీళ్లు పుష్కలంగా లభిస్తున్నాయని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వచ్చి రాష్ట్రంలో ప్రచారం చేస్తే హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

# బీఆర్ఎస్ బరాబర్ సెక్యులర్ పార్టీ..

**మొదటిపేజీ తరువాయి**

అనుమానమే లేదన్న కేసీఆర్ రాబోయే రోజుల్లో 24గంటలూ మంచినీళ్లిస్తామంటూ కొత్త హామీ ప్రకటించారు. కాగా.. హుజురాబాద్ సభలో సీఎం కేసీఆర్ ఈటల రాజేందర్ టార్గెట్‌గా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. పాలిచ్చే ఆవును కాదని, ఎవరైనా దున్నపోతును తెచ్చుకుంటారా అంటూ ప్రశ్నించారు. పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపిస్తే హుజురాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని, అదే వేరేటోళ్లకు వేస్తే ఓటు మురిగిపోతుందన్నారు. హుజురాబాద్ ప్రజలు.. గతంలో ఓసారి తనను బాధపెట్టారని, ఈసారి ఆ తప్పు చేయొద్దన్నారు కేసీఆర్. కేసీఆర్ తనతో కన్నీళ్లు పెట్టించారని, గజ్వేల్‌లో ఓడించి బదులు తీర్చుకుంటానంటూ పోటీకి దిగారు ఈటల. గజ్వేల్‌తోపాటు సొంత నియోజకవర్గమైన హుజురాబాద్ బరిలోనూ నిలిచారు. అయితే, ఈటలను అతని సొంత నియోజకవర్గంలోనే ఓడించి చెక్ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు కేసీఆర్. దాంతో, అటు గజ్వేల్‌లో, ఇటు హుజురాబాద్‌లో ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# నేడు అమిత్‌షా రాక

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** కేంద్ర మంత్రి అమిత్ షా షెడ్యూల్ మళ్లీ మార్పులు చోటుచేసుకున్నాయి. ముందు చెప్పిన షెడ్యూల్ ప్రకారం శుక్రవారం రాత్రే ఆయన తెలంగాణకు రావాల్సి ఉంది. కానీ దాన్ని మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో షా.. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 12.50 గంటలకు గద్వాలకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1.35 నిమిషాల వరకు సభలో పాల్గొంటారు. 1.45కు గద్వాల నుంచి నల్లగొండ బయలుదేరుతారు. 2.45కు నల్లగొండ చేరుకుని మధ్యాహ్నం 3.35 వరకు సభలో పాల్గొంటారు. 3.40 గంటలకు నల్లగొండ నుంచి బయలుదేరి సాయంత్రం 4.20 వరకు అమిత్ షా వరంగల్ చేరుకుంటారు. సాయంత్రం 4.25 నుంచి 5.05 నిమిషాల వరకు అక్కడ నిర్వహించే సభలో కేంద్ర హోం మంత్రి పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ కు చేరుకుని సాయంత్రం 6.10 గంటలకు హోటల్ కత్రియలో మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. అనంతరం సాయంత్రం 6.45 నుంచి 7.45 గంటల వరకు మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి, అనుబంధ విభాగాలతో అమిత్ షా భేటీకానున్నారు. ఆ సమావేశం అనంతరం సాయంత్రం 7.55 కి బేగం పేట విమానాశ్రయం నుంచి అహ్మదాబాద్ కు తిరుగుపయనం కానున్నారు.



# బీసీ సీఎం అభ్యర్థుల లిస్ట్ చాలా పెద్దదే..

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య ఎలాంటి గ్యాప్ లేదు
- ఆర్ఎస్ఎస్ సలహాలు, సూచనలు మాత్రమే ఇస్తుంది
- చంపినోడే నివాళులర్పించినట్లు చిదంబరం కామెంట్స్
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తమ పార్టీలో బీసీల నుంచి సీఎం అభ్యర్థులు చాలామంది ఉన్నారని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య ఎలాంటి గ్యాప్ లేదని, ఆర్ఎస్ఎస్ సలహాలు, సూచనలు మాత్రమే ఇస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం నిర్వహించిన మీట్ ద ప్రెస్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ తోడు దొంగలని, ఎంఐఎం కబంధహస్తాల్లో పనిచేస్తున్నాయని ఆయన ఫైరయ్యారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలాలని ఆ పార్టీలు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయని ఆయన విరుచుకుపడ్డారు. ఎన్నికల తర్వాత అయినా బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసిపోవడం ఖాయమన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలే చెబుతున్నారన్నారు. బీజేపీ బీసీని సీఎంగాచేస్తామంటే బీసీలను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ బాధ్యత తాను తీసుకుంటానని ప్రధాని హామీ ఇచ్చారన్నారు. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని, గుజరాత్, ఉత్తర ప్రదేశ్‌లా అభివృద్ధి చేసి చూపుతామన్నారు. కులం కాదు గుణం ముఖ్యమని మంత్రి కేటీఆర్ కూడా బీసీలను అవమానించేలా మాట్లాడారని విరుచుకుపడ్డారు. బీసీ జనగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని, చేపట్టేందుకు టెక్నికల్ ఇష్యూస్ ఉన్నట్లు తెలిపారు. కర్ణాటకలో రెడ్డి, చౌదరిలు బీసీలుగా ఉన్నారని, వైశ్యులు, బ్రాహ్మణులు కొన్ని రాష్ట్రాల్లో బీసీలుగా ఉన్నారని, వారిని ఎలా చేరుస్తామని ఆయన పేర్కొన్నారు. కర్ణాటకలో బీసీ గణన చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదని ఆయన ప్రశ్నించారు. తమ పార్టీలోనే విభేదాలున్నాయని మల్లికార్జున్ ఖర్గేనే ఒప్పుకున్నారన్నారు. సంస్థాగత మార్పులో భాగంగానే బండి సంజయ్ ని మార్చారని, ఇప్పుడు అయనకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీ అవకాశం కల్పించిందన్నారు. హత్య చేసిన వాడే నివాళులర్పించినట్లు చిదంబరం వ్యాఖ్యలు ఉన్నాయని లక్ష్మణ్ మండిపడ్డారు. గ్యారెంటీలు ఓట్ల కోసం వేసే గాలం మాత్రమేనని కాంగ్రెస్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు.



# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- కన్న నేల రుణం తీర్చుకుంటా
- కాంట్రాక్టర్లు, నాన్ లోకల్ లీడర్లను తరిమికొట్టండి
- మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి

**మునుగోడు, విశాల భారతి:** తాను మునుగోడు గడ్డలోని మల్లారెడ్డిగూడెంలో పుట్టిన రైతు బిడ్డనని ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే వెనుకబడిన ఈ ప్రాంతాన్ని గొప్పగా అభివృద్ధి చేసి కన్న నేల రుణం తీర్చుకుంటానని మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్‌రెడ్డి, బూర నర్సయ్య గౌడ్‌తో కలిసి చౌటుప్పల్‌మండలంలో పర్యటించారు. మండలంలోని జై కేసారంలో మొదలైన ప్రచారం.. లింగోటం, నేలపట్ల, కుంట్లగూడెం, సింగరాయచెరువు, మందోళ్ల గూడెం, తూర్పుగూడెం, పెద్ద కొండూరు, శేరిళ్లగూడెం, మసీదుగూడెం, చిన్నకొండూరు, అంకిరెడ్డిగూడెం, పంతంగి, రెడ్డిబావి, గుండ్లబావి, సైదాబాద్, ఆరెగూడెం, కాట్రేవు వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు చలమల్ల కృష్ణారెడ్డికి బ్రహ్మరథం పట్టారు. గ్రామ గ్రామాన మహిళలు, యువకులు భారీ సంఖ్యలో కృష్ణారెడ్డికి ఎదురెళ్లి ఘన స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గత 18 నెలలుగా నా మునుగోడు ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాల్లో అండగా ఉంటున్నానన్నారు. ఇప్పటి వరకు రెండు సార్లు గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఒక్కసారి గెలిచిన కాంగ్రెస్‌అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి ఈ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఇద్దరూ కాంట్రాక్టులు, కమీషన్లతో కాలం వెళ్లదీశారే తప్పా మునుగోడు 'గోడు' తీర్చలేదన్నారు. మీ ఇంటి బిడ్డనైన తనకు ఒక్కసారి అవకాశమిస్తే రాష్ట్రంలోనే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానన్నారు.

**ప్రచారంలో దూసుకుపోతున్న కృష్ణారెడ్డి సతీమణి రజిత**

చలమల్ల కృష్ణారెడ్డి సతీమణి చలమల్ల రజిత శుక్రవారం నియోజక వర్గంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కుమారుడు వినయ్ రెడ్డితో కలిసి చౌటుప్పల్‌మండలం దేవలమ్మ నాగారంలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కమలం పువ్వుపై ఓటేసి కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. నాగారంలో ప్రజలు వారిని ఆత్మీయంగా పలకరించారు. వినయ్‌రెడ్డి మాట్లాడుతూ.. యువతను, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



# తుంగతుర్తికి పంచపాండవులంగా ఉన్నాం

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- ఉద్యమ నాయకులను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్
- తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్
- రోడ్ షో లో పాల్గొన్న మందల సామెల్, రాజగోపాల్ రెడ్డి,వేముల వీరేశం
- ఉద్యమ నాయకులంత కాంగ్రెస్ లోనే వేముల వీరేశం



**నూతనకల్,విశాలభారతి:** నూతనకల్ మండల కేంద్రంలో తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్ శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. తుంగతుర్తి ప్రజల ఆశీర్వాదంతో యాభై వేల మెజారిటీతో గెలిపించాలని తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్ కోరారు. ఈ కార్యక్రమానికి మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతిమయంలో కూరుకు పోయిందని ఇసుక మాఫియా, లాండ్ మాఫియా,మద్యం మాఫియా ఎక్కువైందని విమర్శించారు.1200 మంది ఆత్మబలిదానాల వలన రాష్ట్రం ఏర్పడిందని ,కానీ నీళ్లు, నిధులు, నియామకాలు,అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ప్రకటించిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని బంగారు తెలంగాణ లో ప్రజల బ్రతుకుల్లో మార్పు అభివృద్ధి లేదని కానీ కెసిఆర్ కుటుంబం బాగు పడిందని ప్రజల బతుకుల్లో మార్పు రాలేదని ఆక్షేపించారు.అరవై ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని గుర్తుచేశారు.ఇల్లు కట్టుకోడానికి పేద వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ప్రతి ఇంటికి 200యూనిట్ల కరెంట్ ను ఉచితంగా ఇస్తామని ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయనున్నట్లు తెలిపారు. వృద్ధులకు పెన్షన్ ను నాలుగు వేల రూపాయలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు కౌలు రైతులకు పెట్టుబడి కింద 15వేల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12సీట్లలో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. మందుల సామెల్ ను ఆశీర్వాదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గానికి పంచ పాండవులుగా మందుల సామెల్ ,రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,వేముల వీరేశం ఉన్నామని ,తుంగతుర్తి ప్రజలను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాజగోపాల్ రెడ్డి తెలియజేశారు. తుంగతుర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మందుల సామెల్ ను అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేముల వీరేశం అన్నారు. మందుల సామెల్ మాట్లాడుతూ 22 సంవత్సరాలు తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ ఉద్యమంలో పనిచేశానని తుంగతుర్తి నియోజకవర్గం నన్ను అభ్యర్థిగా ప్రకటిస్తానని గాదరి కిషోర్ కి ఇచ్చి మోసం నన్ను చేసిందని అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగ సుధాకర్ రెడ్డి సర్పంచి కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, జిల్లా నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, మహేశ్వరం చంద్రకళ ఎంపీటీసీ పన్నాల రమణ మల్లారెడ్డి రాజ్ బహదూర్ రెడ్డి మహేష్ రెడ్డి జటంగి గణేష్ నూతనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, ఉపేందర్ ,దరిపెల్లి వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ లో బిఆర్ఎస్ కు షాక్..

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ లో బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తలిగింది. ఆ పార్టీకి చెందిన ఎంపీపీ చాంది బాయ్, బంజారా సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్ పలువురు సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నారాయణఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి తమ వంతు కృషి చేస్తామని, అందరూ కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ మెజార్టీతో సంజీవరెడ్డి ఎమ్మెల్యే చేస్తామని చెప్పారు.

# బండి సంజయ్ రోడ్ షో సక్సెస్ చేయండి



**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కాషాయ దళపతి రానున్నారని, ఇట్టి రోడ్ షో కార్యక్రమాన్ని భారీ ఎత్తున సక్సెస్ చేయాలని బిజెపి అభ్యర్థి సంగప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా నారాయణఖేడ్ పట్టణంలోని మంగళ పేట్ భవాని ఆలయం నుండి శివాజీ చౌక్ వద్దకు భారీ ర్యాలీ నిర్వహించబోతున్నాని ఇట్టి ర్యాలీలో బిజెపి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**మందమర్రి టౌన్, విశాల భారతి:**నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మందమర్రి పట్టణంలోని ఆలయాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనది కనుక ప్రకృతిని దైవ స్వరూపంగా భావించి సమస్త ప్రాణికోటిలో పుట్టను దైవ స్వరూపంగా భావించి నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోసి నాగ పూజ చేస్తారు. ఈ సందర్భంగా భక్తులతో ఆలయాలు కిట కిట లాడాయి.

# మాజీ మంత్రి లక్ష్మీ కాంతరావుకు జయప్రకాశ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



**చిగురుమామిడి, విశాల భారతి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న మూల్కనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముప్పిడి జయప్రకాష్ రెడ్డి.. మాజీ మంత్రి,మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావును శుక్రవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కెప్టెన్ లక్ష్మీకాంతరావు తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఎంతో ఉద్యమించారని, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్ర కీలకమన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ,రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం ఆ దేవుడు కల్పించాలని జయప్రకాశ్ రెడ్డి కోరారు.



# మాదిగల మద్దతు గాదరి కే

- ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఎల్లయ్య మాదిగ

**నూతనకల్, విశాలభారతి:**నూతనకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న మాదిగలందరూ టిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి శాసనసభ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ కి మద్దతిస్తున్నామని టిఎమ్మార్పీఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కనిగంటి ఎల్లయ్య మాదిగ పత్రికా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల పేరుతో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి శాసనసభ అభ్యర్థిగా వచ్చిన మందుల శామ్యూల్ ఏనాడు కూడా మాదిగలను మాదిగ ఉపకులాలను ఆర్థికంగా గాని రాజకీయాలను ఆపదలో ఉన్నపుడు కానీ ఆదుకోలేదని రెండుసార్లు ఎమ్మెల్యేగా గాదరి కిషోర్ కుమార్ గెలిచి మాదిగల అభివృద్ధికి మాదిగల రాజకీయంగా ఎదుగుదలకు ఎంతో తోడ్పడ్డాడని ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిగల అభ్యున్నతి కోసం 10 లక్షల రూపాయలతో దళిత బంధం ఏర్పాటు చేసి అందరికి వర్తింపజేశారని గాదరి కిషోర్ కుమార్ ని మూడోసారి గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు దళిత బంధు అందే విధంగా చేస్తానని స్వయానా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆకారపు జయ మాదిగ రవి గోపయ్య వెంకన్న రాములు తదితరులు పాల్గొన్నారు



# ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలి

- స్టేట్ అబ్జర్వర్ శేషు

**చిట్యాల,విశాలభారతి:**విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని విద్యాశాఖ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం స్టేట్ అబ్జర్వర్ శేషు అన్నారు.చిట్యాల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శుక్రవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులకు విద్యాబోధన అర్ధవంతంగా చేసుకునేలా ఉపాధ్యాయులు బోధించి విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక సోపానాలను వినియోగిస్తూ విద్యాబోధన చేయటం ద్వారా విద్యార్థులు త్వరగా అర్థం చేసుకుంటారని విద్యార్థులను గ్రూపులుగా చేసి వర్క్ ప్రాక్టిస్ చేయించాలని సూచించారు. ఉపాధ్యాయులు తరగతి గదుల్లోనే విద్యార్థులకు వినటం, చదవటం, రాయటం వంటి అంశాలపై ఆసక్తి కల్గించేలా పాఠాలు బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కుకుట్ల నర్సింహ్మా, కాంప్లెక్స్ హెచ్ఎం కె.కరుణాకర్రెడ్డి ఉపాధ్యాయులు బోయ శ్రీనువాసులు, సీఆర్పీలు జాన్, ప్రవళిక పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుంది

- కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్



**శాలిగౌరారం, విశాలభారతి:**ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 12 అసెంబ్లీ నియోజకవర్గాలలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లాలో క్లీన్ స్వీప్ చేస్తుందని కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రజాస్వామిక వాతావరణం ఉంటుందని గతంలో రెండు పర్యాయాలుగా పరిపాలించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరాచకాలు అక్రమాలకు అక్రమ దందాలకు అక్రమ కేసులకు ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ కు ఓడించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కెసిఆర్ మాటలను ప్రజలు మరోసారి మోసపోవద్దన్నారు.రెండు పర్యాయాలుగా అధికారం చేపట్టిన కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని, పేపర్ లీకేజీలతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసిఆర్ కు ప్రజలంతా ఉంది చెప్పక తప్పదు అన్నారు. ఉద్యమకారులకు సరైన గౌరవం లేదని అమరవీరుల కుటుంబాలను యది మరిచిన కేసీఆర్ ఓటమి ఖాయమని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందన్నారు. అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలతో పాటు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజల మేనిఫెస్టో గా ఉందని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టి తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ప్రజలు చేయి గుర్తుపై ఓటు వేయాలన్నారు.



# రేషన్ కార్డు ఇవ్వని కెసిఆర్ సన్న బియ్యం ఇస్తానంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరు

- మోడీ పేదలకు ఉచితంగా బియ్యం ఇస్తుండు..
- హుజూర్ నగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల శ్రీలత రెడ్డి

గరిడేపల్లి విశాలభారతి: తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ పదేండ్ల కాలంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది సన్న బియ్యం ఇస్తానంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని హుజూర్ నగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల శ్రీలత రెడ్డి అన్నారు.గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం కొత్తగూడెం,రంగాపురం, రేగులగడ్డ తండా,తాళ్ళ మల్కాపురం గ్రామాల్లో శుక్రవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత పదిహేనులుగా ప్రజలకి ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వండి పరిస్థితి ఏర్పడిందని కానీ కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డును ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని తెలిపారు.కొత్త రేషన్ కార్డు ముద్రించడానికి పదిరూపాయలు ఖర్చవుతుందని రేషన్ కార్డ్ ఇవ్వకుండా కెసిఆర్ సన్న బియ్యం ఇస్తా అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.పెన్షన్ల కోసం తీసుకున్న దరఖాస్తులను బుట్ట దాఖలు చేశారని ఆరోపించారు.గ్రామాల్లో వందలాది మంది పింఛన్ల కోసం పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నార అన్నారు.కానీ కెసీఆర్ ఒక్క పెన్షన్ ఇవ్వని దుర్మార్గుడని విమర్శించారు. కేంద్రంలోని మోడీ పేదలకు ఉచితంగా బియ్యం ఇస్తుంటే..రాష్ట్రంలో మోడీ ఫోటో కూడా ముద్రించలేని దుస్థితిలో కెసీఆర్ పాలన చేస్తున్నార దుయ్యబట్టారు.పేదలకు మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లోని ప్రజలకు అందాలంటే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని తెలిపారు.ఎన్నికల్లో మోడీని బలపరుస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి హుజూర్ నగర్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు బాలవెంకటేశ్వర్లు,బిజెపి మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య,ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు అంబళ్ల నరేష్,మండల ప్రధాన కార్యదర్శి జనిగల శ్రీనివాస్ గౌడ్, జనసేనా మండల అధ్యక్షులు రమేష్,బిజెపి నాయకులు నర్సింగ్ వెంకన్న,కొత్త రమేష్,మండవ సత్యం,కుక్కడపు వెంకటేశ్వర్లు,చిరంజీవి, బోల్లేపల్లి శ్రీనివాస్ తదితులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండ దండ బిఆర్ ఎస్ పార్టీ

- ఎమ్మెల్యే చిరుమర్తి
- చిట్యాల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చిరుమర్తి

**చిట్యాల విశాలభారతి**నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసినం కాబట్టే ప్రజలని ఓట్లు అడుగుతున్నామని నకిరేకల్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం వేంబావి, తాళ్లవెల్లంల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ మరింత అభివృద్ధి చెందిందని ఏళ్ల పాటు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో పాలకుల నిర్లక్ష్యం వల్ల తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుతం కెసిఆర్ నాయకత్వం లో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందు కెళుతుందని రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ పెన్షన్లు,వంటి పథకాలతో తెలంగాణ రాష్ట్రం గణనీయమై న అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందనన్నారు. నిరుపేదలకు అండ దండ బిఆర్ ఎస్ పార్టే అని అన్నారు. దౌర్జన్యాలతో రాజకీయాలు చేస్తున్నవారికి ప్రజలే ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు.అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని శాంతియుతంగా ఉన్న నియోజకవర్గంలో విధ్వంసాలు సృష్టించాలని కొందరు చూస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ బి.ఆర్.ఎస్ అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధిని గూర్చి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్,రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, పెద్దకాపర్తి సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, ఉరుమడ్ల ఎంపిటిసి పెద్దబోయిన సత్తయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ రుద్రారపు బిక్షపతి, తాల్లవెల్లంల మాజీ సర్పంచ్ జనగాం నర్సింహా, నాయకులు శేపూరి రవీందర్, ఉప్పల్ రెడ్డి, మర్ల రాంరెడ్డి, బొతరాజు రవీందర్, పల్లపు బుద్ధుడు, జోగు అశోక్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రంగులు మార్చే నాయకులను తరిమికొట్టండి

- మునుగోడు బీఆర్ఎస్అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు, విశాల భారతి: ఊసరవెల్లులే సిగ్గుపడే విధంగా రంగులు మార్చుకుని వస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను తరిమికొట్టాలని మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన నారాయణపురం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో మునుగోడు ప్రజలు కాంగ్రెస్‌కాంట్రాక్టర్‌ను ఓ సారి గెలిపించే నాలుగేండ్లు అభివృద్ధిలో వెనుకబడ్డారని, ఈ సారి అలాంటి తప్పిదం చేయరన్నారు. మునుగోడును దగా చేసిన నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని మునుగోడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పుడిప్పుడే మునుగోడును అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తున్న బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే.. నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని కేపీఆర్ హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్‌మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మునుగోడు పట్టణానికి చెందిన ఎర్రసాని సైదులు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**తొర్రూర్ విశాల భారతి:** మండల పరిధిలోని అవుతాపురం గ్రామానికి చెందిన కాళోజి నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు తెలంగాణ స్టేట్ ఏఐటీయూసీ మెంబర్ తాపీ మేస్త్రి యూనియన్ అధ్యక్షుడు విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు పగిడి పాల హరీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కుమ్మర సంఘం యూత్ నాయకులు ఈరోజు మల్లంపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో బి ఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో వారు ఆ పార్టీలను వీడి బి ఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



## బిఆర్ఎస్ ఎంఐఎం పార్టీలను ఓడించండి

- ప్రజల హక్కుల కోసం పోరాడే న్యూడెమోక్రసీ అభ్యర్థి - మోకాళ్ళ కృష్ణను గెలిపించండి.
- న్యూడెమోక్రసీ గార్ల మండల ఎన్నికల కన్వీనర్ జి సక్రు

**మహబూబాబాద్ విశాల భారతి:** మతం మంటలలో ఉంచుతున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న బిఆర్ఎస్ ఎంఐఎం పార్టీలను ఓడించి ప్రజల హక్కుల కోసం పోరాడే న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటేసి గెలిపించాలంటూ శుక్రవారం గార్ల మండల కేంద్రంలో విస్తృతస్థాయిలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం మండల కేంద్రంలో స్థానిక న్యూడమోక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జి సక్రు ప్రసంగిస్తూ.. న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నవంబర్ 30న ఎన్నికలు జరుగుతున్నాయని ఈ ఎన్నికలలో అధికార పార్టీ బిఆర్ఎస్ మతోన్మాద పార్టీ బిజెపి కాంగ్రెస్ పార్టీలు అధికారం కోసం మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఈ పార్టీల యొక్క మాటలు ప్రజలు నమ్మకుండా మోసపోకుండా ప్రజల హక్కుల కోసం పోరాడే న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి అయినటువంటి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటేసి గెలిపించి ప్రజల తరపున పోరాడే విధంగా అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు. మోకాళ్ళ కృష్ణ గెలుపును ఆకాంక్షిస్తూ రేపు శనివారం గార్ల మండలంలో జీపు జాతర కార్యక్రమం ఉంటుందని ప్రజలు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సిహెచ్ గణేష్, మనోహర్, ఎం మానియ, బి మంగీలాల్, లచ్చు, సక్రు తదితరులు పాల్గొన్నారు.



## చీటింగ్‌కు మరోపేరు బీఆర్ఎస్

- బడుగు బలహీనవర్గాల పార్టీ కాంగ్రెస్
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి విశాల భారతి:** చీటింగ్ కు మరోపేరు బీఆర్ఎస్ అని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆరోపించారు. బడుగు బలహీన వర్గాల కోసం పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. శుక్రవారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో ఝాన్సీరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కు చెందిన దాదాపు 20 మంది ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దళిత బంధు, గిరిజన బంధు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, లక్ష రూపాయల రుణమాఫీ వంటి ఎన్నో హామీలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ ను మించినోళ్లు లేరని అన్నారు. ఎన్నికలు రాగానే నోటికొచ్చినట్లు హామీలు ఇవ్వడం, ఎన్నికల్లో గెలవగానే వాటిని మరిచిపోవడం ఆయనకు అలవాటు అని మండిపడ్డారు. కానీ కాంగ్రెస్ పార్టీ అలా కాదని, ఒక్కసారి హామీ ఇచ్చిందంటే ఆరునూరైనా నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తుందని చెప్పారు. అలాగే యశస్విని రెడ్డి గెలవగానే పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో అడ్డూరి రవీందర్ రావు, చిలువేరు కృష్ణమూర్తితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

**జఫర్ గడ్ విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని రేగడి తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బాలస్వామి, కోశాధికారి మోహన్,మండల యూత్ అధ్యక్షుడు శివ, కాంగ్రెస్ నాయకులు శేఖర్, అశోక్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు..బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కడియం ఫౌండేషన్ సభ్యులు బానోత్ రాజేష్ నాయక్, రేగడి తండా సర్పంచ్ పార్వతి రవి,ఎంపీటీసీ దేవేందర్, ఉప సర్పంచ్ దేవేందర్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ..ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మూడవ సారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ అవ్వడం ఖాయం అని అన్నారు. అదేవిధంగా ఈనెల 20వ తేదిన ముఖ్యమంత్రి కేసీఆర్ స్టేషన్ ఘనపూర్ కు వస్తున్న సందర్భంగా నియోజకవర్గం లోని నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలనీ కోరారు.

# కాంగ్రెస్ తుఫాన్ లో బీ ఆర్ఎస్ గల్లంతు

- జనసంద్రమైన మణుగూరు పట్టణం, భారీగా తరలివచ్చిన ప్రజలు
- కెసిఆర్ కుటుంబ పాలనను తరిమికొట్టండి
- బీఆర్ఎస్ సర్కార్ కు అంతం పలికే రోజు వచ్చింది
- ఈ ప్రభుత్వం దోచుకున్న కోట్ల రూపాయలను ప్రజల ఖాతాల్లో వేస్తాను



**మణుగూరు విశాల భారతి :** పదేళ్లు తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని, కాంగ్రెస్ తుపానులో ఈసారి కొట్టుకుపోక తప్పదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గన్నవరం నుండి ప్రత్యేక హెలికాప్టర్లో ఆయన మణుగూరుకు చేరుకున్నారు. ఉదయం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు భారీ సంఖ్యలో అంబేద్కర్ సెంటర్ చేరుకోవడంతో మణుగూరు పట్టణం జన సంద్రాన్ని తలపించింది. అడుగడుగునా రాహుల్, రేవంత్, జై కాంగ్రెస్ నినాదాలతో మణుగూరు పట్టణం మారుమోగింది. ప్రతి పల్లె పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా భారీ సంఖ్యలో అశేష జనావాహిని రాహుల్ గాంధీ కోసం ఆయన చెప్పే మాటల కోసం ఎదురుచూసింది. మండుటెండను కూడా లెక్కచేయకుండా అభిమానులు ప్రజలు మహిళలు రాహుల్ కోసం ఎదురు చూశారు. మధ్యాహ్నం హెలికాప్టర్లో మణుగూరు చేరుకున్న ఆయన జూనియర్ కళాశాల నుండి ప్రజలకు అభివాదం చేస్తూ అంబేద్కర్ లో కార్నర్ మీటింగ్ కు చేరుకొని ప్రజలకు అభివాదం తెలిపి ప్రసంగించారు. కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. పదేళ్లు దోచుకున్న పాలనకు అంతం పలికే రోజు వచ్చిందన్నారు. కేసీఆర్ అవినీతిని ప్రజలు అర్థం చేసుకున్నారని రాహుల్ అన్నారు. మీరు చదివిన స్కూల్, వేసిన రోడ్డు కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలో వేసిందేనని రాహుల్ గాంధీ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వెళ్లడం ఖాయమన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో దోచుకున్న సొమ్మంతా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు పంచుతామని తెలిపారు. రైతులు, పేదలను కేసీఆర్ వంచించారని తెలిపారు. వారు దోచుకున్న డబ్బులను పేదల అకౌంట్లలోకి వేస్తామన్న రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. కర్ణాటకలోనూ వెంటనే గ్యారంటీలను అమలు చేశామని ఆయనగుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతుందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం మూడు పార్టీలూ ఒక్కటేనన్న రాహుల్ కాంగ్రెస్ ను ఓడించేందుకు మూడు పార్టీలు ఒక్కటయ్యాయని అన్నారు.తెలంగాణతో మా కుటుంబానికి రాజకీయ సంబంధం కాదు, అనుబంధం ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దొరల తెలంగాణ ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ 2014లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలిపారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజల స్వప్నాన్ని సాకారం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలు రాజ్యాధికారం చేపట్టాలని ఆశించామని.. కానీ, తెలంగాణలో అధికారం ఒక కుటుంబానికే పరిమితమైందని మండిపడ్డారు.కెసిఆర్ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి అని,కెసిఆర్ అవినీతిపై ఈడీ, సిబిఐ విచారణ ఎందుకు జరగట్లేదో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. తెలంగాణ ప్రజాధనం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో చూస్తున్నామని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలందరికీ సంపదను పంచుతామని రాహుల్ తెలిపారు. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇవ్వడంతోపాటు గ్యాస్ సిలిండర్ ను రూ.500కేఅందిస్తామన్నారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో పేదలు, రైతుల సర్కార్ ను ఏర్పాటు చేస్తామని, సిఎం, ఆయకు కుటుంబం కలిసి సంపదను ఎలా దోచుకుందో మీ ముందు ఉంచామని" అని రాహుల్ గాంధీ తెలిపారు.తెలంగాణతో తనకున్నది రాజకీయ సంబంధం కాదని,రక్త సంబంధం అని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్ రాబోతుందన్నారు.

# తుంగతుర్తి'లో వార్ వన్ సైడ్!

- ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న 'కారు'
- హ్యాట్రిక్ విన్నిశగా గ్యాదరి కిశోర్కుమార్
- కాంగ్రెస్అభ్యర్థి సామేల్ కు అన్నీ ప్రతికూలతలే..
- ప్రచారంలో కలిసిరాని స్థానిక నేత అద్దంకి దయాకర్
- చేసిన అభివృద్ధే గెలిపిస్తుందంటున్న గాదరి కిశోర్





**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

తుంగతుర్తి నియోజకవర్గ రాజకీయం ఆసక్తిగా మారింది. గత రెండు పర్యాయాలు గెలుపొందిన బీఆర్ఎస్ఎమ్మెల్యే డాక్టర్ గ్యాదరి కిశోర్కుమార్ హ్యాట్రిక్సాధించే దిశగా దూసుకుపోతున్నారు. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో తుంగతుర్తిలో చేసిన అభివృద్ధి తనకు ఎంతో 'తుర్తి'ని ఇచ్చిందని, ఆ అభివృద్ధి పనులే తనను మరోసారి గెలిపిస్తాయని కిశోర్కుమార్ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజల మద్దతు తనకు నిండుగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. బరిలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ బరిలో నిలిచినా.. ప్రధాన పోటీ బీఆర్ఎస్, కాంగ్రెస్మధ్యే ఉంటుంది.

**ఉద్యమంలో తనదైన ముద్ర**

కిశోర్కుమార్తెలంగాణ ఉద్యమంలో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన నాటి తెలంగాణ ఉద్యమాన్ని తీసుకుపోయి ప్రతి గ్రామంలో తనకంటూ ముద్ర వేసుకున్నారు. గ్యాదరి కిషోర్ కుమార్ అంటే తెలవని పల్లె లేదంటే అతిశయోక్తి కాదు. తెలియని తండా లేదు. తెలియని వాడలేదు పట్టణం లేదు. అందరికీ గాదరి సుపరిచితుడే. గ్యాదరితోనే తుంగతుర్తి నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగింది. గ్యాదరి కిషోర్ స్వతహాగా మృదుస్వభావి అందరితో కలుపుగోలుగా మర్యాదగా ప్రవర్తించే వ్యక్తిగా మంచి పేరుంది.

**సామేల్ కు సవాల్..**

మరోవైపు ఇంత కాలం బీఆర్ఎస్పార్టీలో ఉన్న మందుల సామేల్ కాంగ్రెస్ లోకి వెళ్లి సీటు తెచ్చుకున్నారు. దీంతో కాంగ్రెస్ సీనియర్లు, నాయకులు, కార్యకర్తలు దూరం అయ్యారు. ఇన్నాళ్లు బీఆర్ఎస్ లో ఉండి.. కాంగ్రెస్ లోకి రావడంతోనే సీటు ఇవ్వడంపై అందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి విపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే నియోజకవర్గానికి చేరుకున్న కిషోర్.. 9 మండలాలను చుట్టి వచ్చారు. ఎక్కడా ఏమాత్రం విపక్షాలకు అవకాశం ఇవ్వకుండా పర్యటిస్తూ ఇంకా పార్టీలోకి వచ్చే వారిని ఆహ్వానిస్తూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపుకు బాటలు పటిష్టం చేసుకుంటున్నారు. రాజకీయ ప్రత్యర్థులకు అందనంత దూరంలో ఉన్నాడు.

**కలిసిరాని అద్దంకి దయాకర్..**

స్వల్ప తేడాతో రెండు సార్లు ఓడి కాంగ్రెస్ తరపున టికెట్ ఆశించి భంగపడ్డ అద్దంకి దయాకర్ తోపాటు చాలామంది సీనియర్లు ప్రచారంలో కలిసిరాకపోవడం సామేల్ కు నిరాశే. అయితే, ఓడిపోయి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోని అద్దంకిపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. మెజార్టీ మండల అధ్యక్షులు రేవంత్ అభ్యర్థి అయిన సామేల్ వైపే ఉన్నారని తెలుస్తోంది. అయితే, కాంగ్రెస్ క్యాడర్ పూర్తిగా ఎన్నడో కారు ఎక్కేసింది. దీంతో గ్యాదరి కిషోర్ గెలుపు ఖాయమని స్పష్టం అవుతున్నది.

**చైతన్యవంతమైన ఓటర్లు**

2007లో చేయబడిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రకారం ఈ నియోజకవర్గంలో 6 మండలాలు ఉన్నాయి. ఇది ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గం. 2016లో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రభుత్వం సూర్యాపేట జిల్లాను ఏర్పాటు చేసింది. ఈ నియోజకవర్గం లో రెండు కొత్త మండలాలను కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గం సూర్యాపేట జిల్లాలో భాగం. నియోజకపరిధిలో తుంగతుర్తి, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, శాలిగౌరారం, మోతుకూరు, అడ్డగూడూర్, నూతనకల్లు, మద్దిరాల మండలాలు ఉన్నాయి. ఈ మండలాల పరిధిలో 2,48,556 మంది ఓటర్లున్నారు. 2018లో గ్యాదరి కిషోర్ కుమార్ కు 90,857 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అద్దంకి దయాకర్ కు 89,010 ఓట్లు వచ్చాయి. ఇక 2014లో గ్యాదరి కిషోర్ కుమార్ కు 64,382, అద్దంకి దయాకర్(కాంగ్రెస్) 62,003 ఓట్లు వచ్చాయి.

**వార్ వన్ సైడ్**

రాష్ట్ర రాజకీయమంతా ఒక ఎత్తు అయితే తుంగతుర్తి నియోజకవర్గ రాజకీయం మరో ఎత్తుగా మారింది. రెండుసార్లు గెలిచి మంచి ఊపు మీద ఉన్న ఎమ్మెల్యే పై పోటీకి బలమైన కాంగ్రెస్ అభ్యర్థి లేకపోవడం కూడా కలిసివచ్చే అవకాశం ఉంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో చివరి నిమిషం వరకు టికెట్ వస్తుందని ఆశించి భంగపడ్డ వారు ఈసారి ఆ పార్టీకి మద్దతుగా ప్రచారం చేస్తారనేది ప్రశ్నార్థకం. కాంగ్రెస్ నేతల్లో అనైక్యత బీఆర్ఎస్ పార్టీకి బలంగా పనికి వచ్చే ఆయుధంగా నిపుణులు అంచనా వేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఏకపక్షంగా సాగుతున్న ప్రచారాన్ని నిలువరించే వారే లేరనే మాట స్థానికంగా వినవస్తోంది. ఎవరు పోటీ చేసినా విపక్ష అభ్యర్థి ఎవరైనా వార్ వన్ సైడ్ అంటున్నారు బీఆర్ఎస్ నేతలు.



## కాంగ్రెస్ లో చేరుతున్న ధీరావత్ భారతి రాగ్య నాయక్

- బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్సీ దీరావత్ భారతీ రాగ్య నాయక్ రాజీనామా
- టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

**మిర్యాలగూడ విశాల భారతి:** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం రాళ్ల వాళ్ల వాగు తండాకు చెందిన ... దివంగత కాంగ్రెస్ ఎమ్మెల్యే రాగ్య నాయక్ సతీమణి మాజీ ఎమ్మెల్సీ దీరావత్ భారతి రాగ్య నాయక్ ఆమె కుమారుడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, దామరచర్ల ఎంపీపీగా కొనసాగుతున్న ధీరావత్ నందిని రవితేజ తో పాటు ఓ సర్పంచ్ తో పాటు మరో ఐదుగురు మాజీ సర్పంచ్ లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అధ్వర్యంలో... టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ జాయినయ్యారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మిర్యాలగూడ అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన స్కైలాబ్ నాయక్ 13,391 ఓట్లు సాధించారు. అయితే ఇన్నాళ్లు బీఆర్ఎస్ పార్టీకి అదనపు బలంగా ఉన్నటువంటి గిరిజన నేత, వారి ఫ్యామిలీ కాంగ్రెస్ లో జాయిన్ కావడం చర్చనీయాంశంగా మారింది.



## ప్రచారంలో భాగంగా టీ పెడుతున్న సీపీఎం అభ్యర్థి రంగారెడ్డి

- సీపీఎం ను గెలిపించి... అవినీతి పాలకులకు బుద్ధి చెప్పాలి
- ఎర్రజెండా పేద వర్గాలకు అండ
- సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి


విశాల భారతి మిర్యాలగూడ: ఎన్నికల వేళ నెరవేర్చలేని హామీలను ఇస్తూ.. అక్రమ మార్గంలో ప్రజలను ఎన్నో ప్రలోభాలకు గురిచేసి అధికారంలోకి వచ్చి అవినీతి చేసిన పాలకులకు బుద్ధి వచ్చేలా నిరంతరం ప్రజా సమస్యలపై కొట్లాడే సీపీఎం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ మిర్యాలగూడ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని మెయిన్ బజార్, సీతారాంపురంతో పాటు దామరచర్ల మండలంలో పర్యటించారు. మైనార్టీ నేతలను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడచిన పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అదే విధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ అభివృద్ధిపై దారం చేసుకుంటున్న ఆ పార్టీ లీడర్లకు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి నెరవేరని హామీలు, ఏకపక్షంగా అమలు చేసిన పథకాలపై తిరుగుబాటు ఎదురవుతుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న తనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని మిర్యాలగూడ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్, అంజద్, శ్రీను నాయక్ తదితరులున్నారు

# కెసిఆర్‌ని గద్దె దింపుడే - రాజగోపాల్ రెడ్డి

- మోసపూరిత రాజకీయాలు సహించేది లేదు
- ఎమ్మెల్యే చిరుమర్తిపై నిప్పులు జరిగిన రాజగోపాల్ రెడ్డి
- కోమటిరెడ్డి బ్రదర్స్ ని విమర్శించే స్థాయి కేటీఆర్ కి లేదు
- నకిరేకల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి



**నకిరేకల్ విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ ని గద్దె దింపుడే లక్ష్యమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నకిరేకల్ నియోజకవర్గం నార్కట్పల్లి కట్టంగూరు నకిరేకల్ కేతపల్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు 2018 ఎన్నికలలో కష్టపడి గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీకి మోసం చేసి స్వలాభం కోసం బిఆర్ఎస్ లోకి పోయి బిఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేస్తుండని అన్నారు. అన్నం పెట్టే తల్లికి సున్నం పెట్టాడు ఈ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నేను కాంగ్రెస్ లో రాకముందే వీరేశం కి టిక్కెట్ ఇప్పించా,వీరేశం కి నకిరేకల్ లో టిక్కెట్ డిక్లేర్ అయిన రోజే గెలుపు ఖాయం అయిందని కెటిఆర్ నీకు దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించు అని సవాల్ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 మంది బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అసెంబ్లీ గేట్ కూడ తాకనీయనన్నారు. నేను ఒకరికి సహాయం చేసే మనిషిని అని వీరేశం రాకతో కాంగ్రెస్ పార్టీకి సూర్యపేట, తుంగతుర్తి లో మరింత బలం వచ్చింది కెసిఆర్ ను గద్దె దింపాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీలోకి రావడం ప్రధాన కారణం రాజన్న అని కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఆదుకునే గుణం ఉంది కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాట్లాడే అర్హత కెటిఆర్ కు లేదు ఈ రాష్టంలో కాంగ్రెస్ అధికారం లోకి రాగానే అరు గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందిస్తాం ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లు గెలువబోతున్నామని చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య,రాష్ట్ర నాయకులు దైద రవీందర్, కేతేపల్లి ఎంపీపీ పెరుమాడ్ల శేఖర్,నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు,కేతపల్లి సర్పంచ్ ముత్తమ్మ, నార్కట్పల్లి మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- బిఅర్ యస్ జిల్లా అధ్యక్షులు
- రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్

**మోతె _ విశాల భారతి:** పేద వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తుంది బి అర్ యస్ ప్రభుత్వం నిరంతరం బడుగు బలహీన ర్గాలకు అండగా నిలిచి హక్కున చేర్చుకొని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నదని బి అర్ యస్ జిల్లా అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియోజక వర్గ ఇంచార్జి కన్నంత రెడ్డి శశిధర్ రెడ్డి లు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని నామవారం రాఘవ పురం రాఘవ పురం యక్స్ రోడ్ లాల్ తండా బల్లు తండా సిరికొండ రావి పహాడ్ అప్పన్న గూడెం రాంపురం తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న వారు మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ఏ పథకం అమలు చేసేన ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసి ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికీ కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు ప్రత్యేకమైన అవకాశాలు సృష్టించి దశల వారిగా అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కె సి ఆర్ కు దక్కిందని చెప్పారు ఎన్నికలలో చాలా మంది చాలా పార్టీల నాయకులు వస్తున్నారు అన్ని అబద్ధపు మాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టే పనిలో ఉంటారు ఎలాంటి వారిని పట్టించు కోవద్దని తేల్చి చెప్పారు నిరంతరం కోదాడ నియోజక వర్గ అభివృద్ధి కి మోతె మండల అభవృద్ధి కి బాటలు వేసే మల్లయ్య యాదవ్ కు మరొక సారి అవకాశం కల్పించాలని బారి మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో నాయకులు వేణు యాదవ్ ,మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్, అరె లింగారెడ్డి ,ఏలూరి వెంకటేశ్వరరావు ,సొసైటీ చైర్మన్ లు వెంకట్ రెడ్డి శ్రీధర్ రెడ్డి ,ఆయా గ్రామాల సర్పంచ్ లు గంగులు , నూకల సావిత్రమ్మ , శ్యామలైటి కోటేష్, ఉప సర్పంచ్ , బొర్ర మధుసూదన్, యం పి టి సి లు కాంపాటి వెంకన్న , సంద్ర. పద్మ మధు,ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు మనందరి బాధ్యత

- బుల్లెట్ కన్నా బ్యాలెట్ మిన్న
- ఓటరు అవగాహన కార్యక్రమం

**చిట్యాల విశాలభారతి:** లయోలా టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కనకదుర్గ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమానికి చిట్యాల ఎస్ఐ ఇరుగు రవికుమార్, మున్సిపాలిటీ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డిలు హాజరై మాట్లాడుతూ ఓటు హక్కు మనందరి బాధ్యత అని, వోటింగ్ అనేది భాగస్వామ్యానికి అత్యంత ముఖ్యమైన అంశం,ఎందుకంటే ఇది భారతదేశం లోని పౌరుల కు తమ నాయకులను ఎన్నుకునే హక్కును ఇస్తుందన్నారు. అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పుతో ఓటు యొక్క ప్రాముఖ్యత తెలుస్తుందని తెలిపారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ మిన్న అని తెలిపారు. అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుందర్ రాజ్, ఉపాధ్యాయులు కిరణ్ శ్రవణ్ వెంకన్న రాజు, మధు, శ్రీశైలం జానకి, లక్ష్మి, నర్మద, రాణి,సలేహా, లావణ్య సుజాత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

- పాలకుర్తి గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి

**తొర్రూరు విశాల భారతి:** వచ్చే శాసనసభ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసి చూపిస్తానని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని అమర్ సింగ్ తండా,వెంకటపురం, దుబ్బ తండా,కెవుల తండా, హరిపిరాల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డికి బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన సభలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం,కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ బందీ అయింది. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్ ది. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలుచేసి మాట నిలబెట్టుకుంటాం. నిన్న సభలో కేసీఆర్ మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన బంధువు ఇస్తానని, మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో చెప్పిన దళిత బంధు ఏ ఒక్క లబ్ధిదారునికి ఇవ్వకపోగా, ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి గిరిజన బంధు అని మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. గిరిజన సోదరులకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ మన పక్క నియోజకవర్గానికి చెందిన బలరాం నాయక్ గారిని కేంద్రమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు గిరిజన సోదరులు, ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని,9 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి రాబోయే 15 రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడతామన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతానికి కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికులు లాగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ మండల అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, యతి వా రాజారావు మనవరాలు శైలజ,కౌన్సిలర్ తూనం రోజా,గ్రామాల అధ్యక్షులు మొగుళ్ళ లింగన్న గౌడ్, హపావత్ గోపి,తోట అశోక్, వెంకట్ రెడ్డి, నాయకులు బాలు నాయక్, రాయపల్లి రాజు,హపావత్ సురేందర్,కిషన్ రెడ్డి, జాతోత్ నరేష్, బిచ్యా తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

- ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి

**రామన్నపేట విశాల భారతి:** ఉచిత కరెంట్ మొదట ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు నకిరేకల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు ఆధ్వర్యంలో మేనిఫెస్టోను వివరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గెలిస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ 500, రైతు బందు సంవత్సరానికి 15000, పెన్షన్ 4000 ఇస్తుందని అన్నారు. వేముల వీరేశం చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు, కార్యదర్శి నిమ్మల మధు, మాజీ సర్పంచ్ పున్న నరసింహ, తాటిపాముల శేఖర్, గంజి చక్రపాణి,పోచబోయిన పరమేష్,నకిరేకంటీ స్వప్న రవీందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, పొచబోయిన నరసింహ ,జంపాల అరవింద్ యూత్ అధ్యక్షుడు కోరబోయిన మధు , కే కిరణ్ గౌడ్ ,సాగర్ల సైదులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు NSUI యూత్ నాయకులు సీనియర్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలపై నిఘా

- అనుచిత వ్యాక్యలు సందేశాలు పంపితే చట్టపరమైన చర్యలు
- నతనకల్ ఎస్సై సిహెచ్ నరేష్




**నూతనకల్ విశాల భారతి:** బిక్కుమళ్ళ గ్రామానికి చెందిన కుక్కల గణేష్ అనే వ్యక్తి బిఆర్ఎస్ పార్టీకి చెందిన పార్టీ జండాను క్రిందపడవేసి కాళ్లతో తొక్కుతూ అవమానపరిచి నందుకుగాను అతనిపై కేసు నమోదు చేసినట్టుగా నూతనకల్ ఎస్సై నరేష్ తెలియజేశారు .గ్రామంలో గల రాజకీయ పార్టీ గ్రూపుల మద్యన గొడవలు పెట్టే విదంగా, విద్వేషాలు చలరేగే విదంగా రెచ్చగొట్టేలాగా పోస్టులు పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడు అమలులో ఉన్నందున ఎవరు కూడా సామాజిక మాధ్యమాలలో అనుచిత వ్యాక్యలు, సందేశాలు కాని పంపరాదు అని . ఏ రాజకీయ పార్టీని కాని, వ్యక్తిని కాని, పార్టీ జండాలను కాని అవమానపరిచే విదంగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వాక్యలు చేయరాదు.గ్రామాలలో రాజకీయ తగాదాలను మనసులో పెట్టుకొని గొడవలకు పాల్పడటం కాని, రెచ్చగొట్టడం కాని చేయ్యవద్దు సామాజిక మాధ్యమాలలో ఒకరిపై మరొకరు అనుచిత వ్యాక్యలు, సందేశాలు పంపుకోకూడదు ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడినయడల వారిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకొనబడును అని తెలియజేశారు.



# సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలి

**సూర్యాపేట విశాలభారతి:** చేయి గుర్తుకు ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కొప్పుల సురేఖ కోరారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోనిపిల్లలమర్రి శివాలయంలో నాగుల చవితి సందర్భంగా కొప్పుల సురేఖ ప్రత్యేక పూజలు చేసి 12 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీం లను ప్రవేశ పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి నియంత పాలనకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కొప్పుల పద్మ గారు, గార్లపాటి లలిత,రమ్య ,రాపర్తి రజిని,కొట్ల బుచ్చమ్మ,పార్వతమ్మ,కలమ్మ,మహిళలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కు మరో షాక్

- బీఎస్పీ లోకి క్యూ కడుతున్న నాయకులు
- వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో చేరిన నాయకులు

**సూర్యాపేట విశాలబారతి:** సూర్యాపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. వట్టే జానయ్య గెలుపు తో పాటు మరింత మెజార్టీని పెంచేందుకు నాయకులు భారీగా చేరికలు మొదలు పెట్టారు. అందులో భాగంగా శుక్రవారం సూర్యాపేట రూరల్ మండలం కాసరబాద గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు సంకరమది శ్రీనివాసరెడ్డి, పూజర్ల రామారావు, సంకరమద్ది కవితలతో పాటు 50 కుటుంబాల ప్రముఖులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బి ఎస్ పి పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియంత పాలన విముక్తి కలగాలంటే జనంలో తిరిగే నాయకుడు జానన్నను ఎన్నుకోవాలని అన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వట్టే జానయ్య యాదవ్ నాయకత్వాన్ని బలపరిచి, ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో పోలగాని చిన్న గురువయ్య, రాచకొండ బిక్షం, మట్టపల్లి ఇస్తారి, మున్నా లింగయ్య, రాచకొండ చంద్రయ్య, చిర్ర వెంకన్న, కొల్లు రవి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగా నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు సోమగాని లింగస్వామి, సాయిని నాగేశ్వరరావు, ముక్కామల సుమన్, బుడిగ మల్లేష్, కుంభం వెంకన్న, వల్లాల సైదులు, బిక్షు నాయక్, శంకర్ నాయక్, ఉప్పల శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, పోలగాని గణేష్, పోలగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మండల పూజ సందర్భంగా జెండా ఆవిష్కరణ

**సూర్యాపేట విశాలభారతి:** మండలం పూజ సందర్భంగా శబరిమలలొ దేవస్థానం తెరుస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జెండా ఆవిష్కరణ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవ ప్రారంభం ను పురస్కరించుకొని అఖిల భారత అయ్యప్ప ధర్మప్రచార సభ జెండాను మాజీ జాతీయ కార్యదర్శి వంకాయలపాటి శంకర్ గురు స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షులు రంగు ముత్యంరాజు, ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్ గురుస్వామి లు మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ దేవస్థానాల వద్ద అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను, అన్నదాన కార్యక్రమాలను, శబరిమల మెయిల్ శాంతులతో విశేషమైన పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశంలోనే ఆధ్యాత్మిక సంస్థ లలో ఒకటిగా పేరుగాంచిందని అన్నారు. అలాంటి సంస్థలో పనిచేయడం మన సూర్యాపేట అయ్యప్ప స్వాముల పుణ్యంగా భావిస్తున్నామని అన్నారు. అఖిల భారత ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలొ సంఘం సభ్యులు సుంకాని శ్రీనివాస్, మాలి లింగారెడ్డి,గుండేటి లక్ష్మణ్, గుణగంటి శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, టి కరుణాకర్, వరిపెల్లి అంజయ్య, కైరంకొండ రమేష్, వెంకట నరసయ్య, జీవన్, సంగయ్య రమణ రెడ్డి రాపర్తి యాదగిరి, ముంతా శ్రీనివాస్, అరవింద్,ఆర్ నాగయ్య, బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ రోజున లైవ్ కెమెరాల ఏర్పాటు

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్.



**సూర్యాపేట విశాలభారతి:** కౌంటింగ్ రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు నియోజక వర్గాలకు కేటాయించిన కౌంటింగ్ హాల్ లోపల, బయట అలాగే స్ట్రాంగ్ రూమ్స్ బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు డిసెంబర్ 3 న జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన చోట లైవ్ కెమెరాలు ఈ నెల 26 తేదీ నాటికి పూర్తి చేయాలని వచ్చే ప్రజా ప్రతినిధులు, పోలింగ్ ఏజెంట్లకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా లైవ్ కెమెరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. నాలుగు కౌంటింగ్ హాల్స్ లో లోపల, బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ రోజున హాల్ లో 14 టేబుల్స్ , ఆర్.ఓ టేబుల్ అలాగే ఏర్పాటు చేసే గ్యాలరీలో నాలుగు లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిదంగా నిర్దేశించిన రూట్ నందు, అన్ని స్ట్రాంగ్ రూమ్స్ వద్ద బయట లైవ్ కెమెరాలు అమార్చాలని సూచించారు.ఈ సమావేశంలో ఈ. డి.ఎం. గఫ్ఫార్, ఎలక్షన్ సెల్ డి.టి. వేణు, ఎస్.ఆర్.ఎం ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# మంత్రి వేముల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**బాల్కొండ, విశాల భారతి:** సీఎం కేసీఆర్ జనరంజక పాలన, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ గ్రామాల, పార్టీల నాయకులు, కార్యకర్తలు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి మంత్రి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. వేల్పూర్ మండలం నుండి సోము సాయన్న మాజీ సర్పంచ్ రామన్న పేట్ కార్యకర్తలు, మోతె గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాయిరాం, సీనియర్ నాయకులు మల్కన్న, అంక్సాపూర్ గ్రామం నుండి జక్కుల సంతోష్ ఆధ్వర్యంలో 15 మంది యువకులు, లక్కోరా గ్రామం చిన్నారెడ్డి ఆధ్వర్యంలో 10 యువకులు,భీమ్‌గల్ మండలం బడా భీంగల్ గ్రామం నుండి విశ్వ బ్రాహ్మణ యువజన సంఘం సభ్యులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి పర్వదిన వేడుకలు



**నేరేడుచర్ల విశాల భారతి:** ఘనంగా నాగుల చవితి పర్వదిన వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం భూర్గుల తండా గ్రామపంచాయతీ పరిధిలోని శ్రిబృగు మాలికసోమప్ప సోమేశ్వర ఆలయం మరియు పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో శుక్రవారం నాగులచవితి సందర్భంగా వేకువజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కుటుంబ సభ్యులతో నాగులపుట్ట వద్దకు తరలివచ్చారు. పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై నాగుపాము పుట్టకు భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్దంగా పాలు,కోడిగుడ్లు, పూలు పెట్టి పూజలు చేశారు. తెల్లవారు జాము నుండి మహిళలు ఉపవాస దీక్షతో మొక్కుబడులు చెల్లించి పూజలు నిర్వహించారు. మండల పరిధి లోని శివాలయాలు,పుట్టల వద్దకు వెళ్ళి మొక్కులు తీర్చుకున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో కొండంత భరోసా

- ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్
- మంత్రి జగదీష్ రెడ్డి గెలిస్తే అభివృద్ధిని గెలిపించినట్లే



**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన మంత్రి జగదీష్ రెడ్డి నే గెలిపించాలని కోరుతూ సూర్యాపేట ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి శుక్రవారం నాడు సోలిపేట ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా సూర్యాపేట నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన మంత్రి జగదీష్‌రెడ్డినే ముచ్చటగా మూడోసారి గెలిపించాలని కోరారు.జగదీష్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధిని గెలిపించినట్లే అని ఆయన తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు, ప్రతి ఇంటికి పథకాలు అందాయన్నారు, సీఎం కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ నూతన మ్యానిఫెస్టో తో ప్రజలకు ఎంతో మేలు జరుతుందని ఆయన అన్నారు.సోలిపేట లో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాల అమలులో చరిత్ర సృష్టిస్తుందన్నారు.సూర్యాపేట నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డికే పట్టం కట్టాలని కోరారు, కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర వెనుకంజలో ఉండేదని రాష్ట్ర ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దూసుకు వెళ్తుంది అన్నారు.సీఎం కేసీఆర్ సారధ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. ప్రస్తుతం రైతులకు ఎకరానికి 10000 ఇస్తుండగా వాటిని 16 వేలకు పెంచినట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద రెండు లక్షలు, గ్యాస్ సిలిండర్ 400 కి ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించినట్లు తెలిపారు.సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళలకు 3 వేలు దివ్యాంగులకు 6 వేలు చెల్లిస్తామన్నారు. పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా పథకం కల్పిస్తున్నట్లు తెలిపారు.దేశంలోనే ఎక్కడలేని విధంగా రైతులకు రైతుబంధు,రైతు భీమా తో పాటు 24 గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్రాలు లేవన్నారు. ఒక తెలంగాణలోనే సీఎం కేసీఆర్ ఈ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కులవృత్తులను బలోపేతం చేసి వారు ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ నాయకులు బీరవోలు శేఖర్ రెడ్డి, తడకమల్ల శ్రీరంగం, చంద గోపాల్, బండి ప్రతాప్ రెడ్డి,పోతరాజు వెంకన్న, సంపతి సత్తయ్య, ఈదుల సైదులు,సూరం వెంకట్ రెడ్డి,దామోదర్ రెడ్డి, ముత్తారెడ్డి, కాటపల్లి శ్రీరాములు, బొడ్డు రవీందర్, సూరం ధర్మారెడ్డి,యువజన నాయకులు నర్ర పరమేష్, గోళ్ళ రమేష్ సాంబార్ చంద్రశేఖర్, పబ్బ ప్రేమ్ రాజ్, ఈదుల మధుసూదన్, తడకమళ్ళ శ్రీను,గోట్టిపర్తి చంద్రమౌళి, జానయ్య, తలారి నాగయ్య, ఉమ్మెంతుల కృష్ణారెడ్డి, తప్పెట్ల మహేష్, పల్స వెంకన్న, కృష్ణయ్య, లింగయ్య, శ్రీరాములు,శ్రవణ్ కుమార్, ఈదుల లింగయ్య, రమేష్,శ్రీకాంత్, వంగపల్లి ప్రవీణ్,బాదిని వీరయ్య,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పడిత్ భూములు పంట పొలాలైనయి

- మిషన్ భగీరథతో తాగునీటి సమస్య తీర్చాం

**బాల్కొండ, విశాల భారతి:** రైతులకు ఎస్సారెస్పీ లీకేజీ వాటర్‌ను అడుక్కునే దుస్థితి లేకుండా చేశామని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి,బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, పాలెం గ్రామంలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ గతంలో చుక్క సాగునీరు లేక బాధపడ్డ రైతులు ఎస్సారెస్పీ లీకేజీ వాటర్ కోసం తనను కోపగించుకున్నారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రాజెక్టులో సైతం నీళ్లు అడగంటడంతో లీకేజీ వాటర్ ఇవ్వలేకపోయామన్నారు. కానీ రెండేండ్లలో కాకతీయ,వరద కాలువను 365 రోజులు నీళ్లతో ఉంచుతానని మాటిచ్చి,చేసి చూపించానన్నారు. ఈ కృషితో పడిత్ భూములెన్నో పంట పొలాలుగా మారాయన్నారు. ఎన్నో గ్రామాలు తాగునీటి కటకటతో పిల్లనివ్వని ఊర్లుగా పేరుపడ్డ సంగతిని గుర్తు చేశారు. మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి నల్లాపెట్టి శుద్ధమైన తాగునీటిని అందిస్తూ ఆ సమస్యను దూరం చేశామన్నారు. కరెంటు లేక వాకిట్లో కూర్చుని బీడీలు చేసుకున్న రోజులను మహిళలు మరిచిపోరన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ మాదిరిగా రైతులకు అందిస్తున్న నాణ్యమైన 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా, పేదింటి ఆడబిడ్డలకు పెండ్లిలకు లక్ష రూపాయల సాయం అందించే కళ్యాణ లక్ష్మీ లాంటి పథకాలు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో లేవన్నారు. మహిళా రైతులు సైతం తరలి వచ్చి మంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మీడియాకు రాజీనామ పత్రాన్ని చూపుతున్న

# అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి

- కష్టపడే నేతలకు కాంగ్రెస్ న్యాయం దక్కదు
- మిర్యాలగూడ అసెంబ్లీ టికెట్ ఇస్తమని మోసం చేసింది.
- కేసీఆర్, కేటీఆర్ లతో ఎంతో సన్నిహితముంది
- ఈ నెల 18న బీఆర్ఎస్ లో చేరిక
- అలుగు బెల్లి అమరేందర్ రెడ్డి
- మిర్యాలగూడ లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తాం



**మిర్యాలగూడ విశాలభారతి**: కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే నేతలకు న్యాయం దక్కదు పైరవీకారులకు, డబ్బులు ఇచ్చే వారికే టికెట్లు ఇస్తారని 2018, ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇస్తామని నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఇన్నాళ్లు ఆ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక ఓట్లు వచ్చేందుకు అంతకు ముందు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బీసీ నేత కృష్ణయ్యకు మద్దతుగా నియోజకవర్గంలో పనిచేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయో నావ పార్టీ పటిష్టకు కృషి చేసిన తన లాంటి వారినే అన్ని రకాలుగా ముంచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో నాటి ఉద్యమ పార్టీగా టీఆర్ఎస్ ను మిర్యాలగూడ ప్రాంతంలో ఎంతో బలోపేతం చేశామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తనకు అనుచరులు ఉన్నారని వీరికి కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎటువంటి న్యాయం చేయలేక ఆవేదనతో ఉన్నట్లు తెలిపారు. కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ కేటీఆర్ లతో నేత సంబంధాలు ఉన్నాయని వారి సమక్షంలోనే వారి ఆహ్వానం మేరకు ఈనెల 18న బీఆర్ఎస్ లోకి చేరుతున్నట్లు చెప్పారు. మిర్యాలగూడ బీఆర్ ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న నల్లమోతు భాస్కర రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు. అయితే 2009 పీఆర్పీ నుంచి 2014 లో టీఆర్ ఎస్ నుంచి పోటీ చేసిన అమరేందర్ రెడ్డి నాడు కొద్ది ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరుతుండటం .. బీఆర్ ఎస్ పార్టీకి అదనపు బలంగా మారనుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది.



# మంత్రి జగదీష్ రెడ్డి ని ఓడించాలి

- సూర్యాపేట బిజెపి అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర రావు

**సూర్యాపేట విశాలభారతి:** పేద ప్రజలను ఏ రోజు కూడా పట్టించుకోని మంత్రి జగదీష్‌రెడ్డిని నవంబరు 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో ఓడించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక రాజీవ్ నగర్ నందు జరిగిన బిజెపి ఎన్నికల ప్రచారంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో వచ్చిన తెలంగాణ లో యువతకు ఉద్యోగాలు రాలేదని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువకుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రములోకేవలం కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని అన్నారు. సూర్యాపేట లో డబల్ బెడ్ రూం ఇండ్లు పేదలకు కాకుండా కౌన్సిలర్లు చెప్పిన వారికి ఇచ్చారని ఆరోపించారు. గ్రహలక్ష్మి ఇండ్లు కూడ సంపన్నులకే ఇస్తున్నారని, దళిత బంధు కూడ నాయకుల సన్నిహితులకే ఇచ్చారని చెప్పారు. కెజి టు పిజి విద్యలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందిందని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా తెల్ల రేషన్ కార్డు లు ఇవ్వడం లేదని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు. సూర్యాపేట లో పేదలందరికి ఆయుష్మాన్ భారత్ కోసం బిజెపి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహించామని చెప్పారు. కరోనా సమయంలో పేదలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ ఇచ్చిందని, దేశవ్యాప్తంగా ఉచితంగా కరోనా నిర్మూలన కోసం వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. కెసిఆర్ పాలనలో కరెంటు బిల్లులు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరిచిందని అన్నారు. ఆర్టిసి బస్సు చార్జిలు, రిజిస్ట్రేషన్ చార్జిలు పెంచారని అన్నారు. మద్యం ఏరులై పారుతుందని, ఎక్కడ చూసినా బెల్టు షాపులే వున్నాయని అన్నారు. ఎస్సీ ల ఎబిసిడి వర్గీకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కమిటీ వేశారని, మందక్రష్ణ మాదిగ పోరాటం విజయవంతం అయిందని అన్నారు. బిజెపి ని గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఎన్నికలు రావడంతో మంత్రి జగదీష్ రెడ్డి పేద ప్రజలపై కపట ప్రేమ చూపుతున్నాడని అన్నారు. అభివృద్ధి పనుల ముసుగులో మంత్రి, ఆయన అనుచరులు ఆస్తులు కూడబెట్టారని విమర్శించారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబంలో ఇద్దరూ వ్యక్తులకు ఆసరా ఫించన్లు, రైతులకు ఉచితంగా రెండు బస్తాల యూరియా, రెండు బస్తాల డీఏపీలను అందజేస్తామన్నారు. సూర్యాపేట జిల్లాకు రైల్వేమార్గం బీజేపీతోనే సాధ్యమన్నారు. బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని, సంకినేని వెంకటేశ్వర రావు ను ఎమ్మెల్యే గా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కోటగిరి రాధాకృష్ణ, కౌన్సిలర్ కట్కూరి కార్తిక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర అధికార ప్రతినిధి పల్సమల్సూర్, కొప్పుల క్రాంతి రెడ్డి, అర్రూరి శివ, గణేష్, క్రష్ణ, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులను ఆదుకొని అక్కున చేర్చుకునేది కాంగ్రెస్ మాత్రమే

- కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి:** గిరిజనులను ఆదుకొని అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో మానాల గ్రామంలోని స్కూల్ తాండ దేవాగతండా, చింతామణి తాండ,అడ్డ బార్ తాండ, ఈద్దైడి తాండాతో పాటు మరో 18 తండాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ పేద గిరిజన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలిస్తామని, గిరిజనులను వ్యవసాయ రంగంలో ఉన్నతులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి

- ఎమ్మెల్యే చిరుమర్తి

**నార్కట్ పల్లి విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీదే సర్కారని ముఖ్యమంత్రి కేసీఆరే అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.నార్కట్ పల్లి మండలంలోని తొండల్వాయి, జువ్విగూడెం, నెమ్మాని గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నకరేకల్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పాల్గొని మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి బిఆర్ఎస్ పార్టీ వస్తుందని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలే గెలిపిస్తాయన్నారు. కెసిఆర్ ఆశయం చాలా గొప్పది కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా ఆసరా పెన్షన్ లాంటి పథకాలు ప్రతి ఒక్కరి ఇంట్లో ఏదో రకంగా లబ్ధి పొందిన వారున్నారు.నకిరేకల్ మరింత అభివృద్ధి చెందాలంటే మూడోసారి గెలిపించాలని కోరారు. మనం చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడుగుతుంటే ప్రతి పక్ష పార్టీ అభ్యర్థి మోసపూరిత మాటలు చెప్పి ఓటర్ల మభ్యపెడుతున్నా రని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,స్థానిక ఎంపిపి సూది రెడ్డి నరేందర్ రెడ్డి, జువ్విగూడెం సర్పంచ్ సూది రెడ్డి ప్రేమలత నరేందర్ రెడ్డి, నెమ్మాని సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి, తొండల్ వాయి ఉపసర్పంచ్ సుధాకర్,నాయకులు శేపూరి రవీందర్, బద్దం రామిరెడ్డి,వివిధ హోదాలలో ఉన్న నాయకులు, సర్పంచ్ లు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల ప్రజల కష్టాలు దూరం చేశాం

**మంచిర్యాల, విశాల భారతి:**మంచిర్యాలను జిల్లాగా చేసి మంచిర్యాల ప్రజల కష్టాలను దూరం చేశామని మంత్రి కేటీఆర్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయనమాట్లాడుతూ.. గతంలో ఇక్కడి ప్రజలకు ఏ సమస్య వచ్చినా, ఆదిలాబాద్ వరకు వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేదన్నారు. రెవెన్యూ డివిజన్గా ఉన్న మంచిర్యాలను జిల్లాగా చేసి, ప్రజల సమస్యలను దూరం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దివాకర్ రావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యాభై వేల మెజారిటీతో గెలుపు ఖాయం

- రోడ్ షో లో పాల్గొన్న దామోదర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి,వేముల వీరేశం

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదం తో యాభై వేల మెజారిటీతో గెలుపు ఖాయమని సూర్యాపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల నుంచి పిఎస్ ఆర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి మయంలో కూరుకు పోయిందని ఇసుక మాఫియా, లాండ్ మాఫియా,మద్యం మాఫియా ఎక్కువైందని విమర్శించారు.1200 మంది ఆత్మబలిదానాల వలన రాష్ట్రం ఏర్పడిందని కానీ నీల్లు, నిధులు, నియామకాలు,అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ప్రకటించిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని బంగారు తెలంగాణ లో ప్రజల బ్రతుకుల్లో మార్పు అభివృద్ధి లేదని కానీ కెసిఆర్ కుటుంబం బాగు పడిందని ప్రజల బతుకుల్లో మార్పు రాలేదని ఆక్షేపించారు.అరవై ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని గుర్తుచేశారు.ఇల్లు కట్టుకోడానికి పేద వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ప్రతి ఇంటికి 200యూనిట్ల కరెంట్ ను ఉచితంగా ఇస్తామని ఐదు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయనున్నట్లు తెలిపారు. వృద్ధులకుపెన్షన్ ను నాలుగు వేల రూపాయలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు కౌలు రైతులకు పెట్టుబడి కింద 15వేల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా గెలుపొందిన అనంతరం పట్టణం లో అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపడతాననిహామి ఇచ్చారు. పదేళ్లు సూర్యాపేట శాసనసభ్యులు గా మంత్రి గా ఉన్న జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం మని అన్నారు.రోడ్ల వెడల్పు కార్యక్రమంలో నష్టపోయిన బాధితులకు నష్ట పరిహారం అందజేస్తామని ప్రకటించారు.కబ్జా చేసిన భూములను కూడా అందజేస్తామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12సీట్లలో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.తనను ఆశీర్వాదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షించారు. 15 వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ బిఆర్ఎస్ కు రాజీనామా చేసి దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,చకిలం రాజేశ్వరరావు, పెద్దిరెడ్డి రాజా, పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, శనగాని రాంబాబు గౌడ్,నేరేళ్ల మధు గౌడ్,టిజెఎస్ రాష్ట్ర కార్యదర్శి కె,ధర్మార్జున్, వైఎస్సార్ టీపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వకుర్తి ప్రజల చిరకాల కోరిక రైల్వే మార్గం

**మాడుగుల, విశాల భారతి:**కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి కోసం రెండు నేషనల్ హైవేల ధ్యేయంగానే రెండు సంవత్సరాలుగా కృషిచేసి 1760 కోట్ల ఖర్చుతో తుక్కుగూడ నుండి డిండి వరకు.. కోట్ర నుండి నంద్యాల వరకు 2000 కోట్ల రూపాయలతో సుమారుగా 4000 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వం విస్తరిస్తున్నటువంటి నేషనల్ హైవేలో భాగంగా కల్వకుర్తికి మహర్దశ పడుతున్నది అని కల్వకుర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆచారి తెలిపారు. రాబోయే కాలంలో మీ అందరి ఆశీర్వాదాలతో కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిపిస్తే సూర్యపేట దేవరకొండ కల్వకుర్తి నాగర్ కర్నూల్ వనపర్తి గద్వాల రైల్వే లైన్ సాధనే ధ్యేయంగా.. రాబోయే రోజులలో రెండు నేషనల్ హైవేలు ఒకటి తిరుపతి,



శ్రీశైలం పోయే రహదారులు మరొకటి విజయవాడ నుండి తిరుపతికి కనెక్టింగ్ రైల్వే లైన్ వస్తే కల్వకుర్తికి మహర్దశ ఉంటుందని తెలిపారు



# కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

**పాలకుర్తి విశాల భారతి:** పాలకుర్తిలో బీఆర్ఎస్ కి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. మినిస్టర్ ఎర్రబెల్లి దయాకర్ రావు మీద కోపంతో ప్రజాప్రతినిధులు నేతలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. శుక్రవారం గోపాలపురం గ్రామ సర్పంచ్ చెరిపెల్లి రజిత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. సీనియర్ నేత అనిల్ తో పాటు 150 మంది వరకు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అదే విధంగా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం వడ్డేకొత్తపెల్లి, పోచారం గ్రామానికి చెందిన మరాఠి వెంకటనర్సు, గంటకుంట్ల ఫ్యాక్స్ మాజీ చైర్మన్ కొడకండ్ల వార్డు మెంబర్ చిలుసాని మల్లేశం, దండుగల నర్సమ్మ తో పాటు దాదాపు 300 మంది బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు , కార్యకర్తలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వాళ్ళను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. యశస్విని రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.

# మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బుకాల రంజిత్



**మంచిర్యాల, విశాల భారతి:**మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన బుకాల రంజిత్ ను నియమించగా నియామకపత్రాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగార్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బుకాల రంజిత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డికి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తాను మంచిర్యాల జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily


# సింహంతో టీఆర్ఎస్ పార్టీలను చిత్తు చేస్తా

- హుజూర్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పిల్లుట్ల రఘు
- ఓటమి భయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్
- అధికార పార్టీలకు దీటూగా సొంత మేనిఫెస్టో



**హుజూర్ నగర్,విశాలభారతి:** సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలంలో ఫార్వర్డ్ బ్లాక్ హుజూర్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి పిలుట్ల రఘు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో గడపగడప తిరుగుతూ భరోసానిస్తూ ఊరి సమస్యలు ప్రజల సమస్యలు వింటూ సింహం గుర్తు ఎమ్మెల్యేగా గెలిచి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు తీరుస్తానన్నారు. ప్రజలు కూడా తమ మద్దతుని తెలిపే సింహం గుర్తుకే ఓటేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలకు ఓటు భయం పట్టుకుందని, తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎవరిని అసత్య ప్రచారాలు చేసిన సింగల్ గా సింహం గుర్తుతో ఎమ్మెల్యేగా గెలుస్తానన్నారు. తాను స్వచ్ఛమైన ప్రజా సేవలు చేస్తుంటే, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ, అవినీతి స్వార్ధ పాలనలు చేస్తూ అల్ప సంతోషం పడుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో తను ప్రజా సేవలు చేస్తుంటే వారు భూకబ్జాలు, రౌడీయిజం, గుండాయిజం, పేకాట రాయలను పోషిస్తున్నారని, ప్రజల ఓట్లతో గెలిచి వారిని పట్టించుకోకుండా కాలక్షేపం చేస్తున్నారని ఇటువంటి నాయకులకు ప్రజలు అవకాశం ఇవ్వవద్దని ఓటు అనే ఆయుధంతో నియోజవర్గం నుంచి తరిమివేయాలని అన్నారు. ఒక నియోజకవర్గాన్ని నేనే అభివృద్ధి చేశానని, మరొకరు 3500 కోట్లతో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారని అంత గొప్పగా అభివృద్ధి చేస్తే నియోజకవర్గం దుమ్ముదులితో, రోడ్లన్నీ గుంతలతో ఎందుకు ఉందనీ ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రజలందరూ మార్పును కోరుకొని నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలను ఆదుకున్న తనను సింహం గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే గెలిపిస్తే ప్రతి కుటుంబానికి అండగా ఉండి ప్రతి ఒక సమస్యను తీరుస్తానన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు దీటుగా తాను కూడా సొంత మేనిఫెస్టోను పెట్టానని ఎమ్మెల్యే గెలిచి అధికారంలోకి రాగానే రెండు సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్క సమస్యను తీరుస్తానన్నారు. ప్రజలందరూ సహకరించి సింహం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే గెలిపించాలని పిల్లుట్ల రఘు అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజలు, ఎఐఎఫ్ బి పార్టీ సింహం గుర్తు కార్యకర్తలు, రఘు అన్న అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు, మహిళలు తదితరులు వవ పాల్గొన్నారు..



## మంత్రి వేముల గెలుపు కోసం మాదిగ దండోరా విస్తృత ప్రచారం

**బాల్కొండ, విశాల భారతి:** మాదిగ దండోరా యువత మంత్రి ప్రశాంత్‌రెడ్డికి అండగా నిలబడ్డారు. బాల్కొండ నియోజకవర్గంలో మాదిగలంతా బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని, ఊరూరా ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. 200కు పైగా బైకులతో ర్యాలీగా శుక్రవారం మాదిగ దండోరా యువత మంత్రి వేములు గెలుపుకు మద్దతుగా వేల్పూర్‌కు తరలివచ్చారు. వేల్పూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పించిన మంత్రి బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాదిగ దండోరా యువత శుక్రవారం నుండి ప్రతీ ఊరు తిరుగుతూ మాదిగలను చైతన్యం చేసి వేముల గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డీ.రాజేశ్వర్ రావు, తదతరులు పాల్గొన్నారు.



## దొరల పాలనకు స్వస్తి చెప్పండి.. బిజెపిని గెలిపించండి

- తెలంగాణలో కమలం వికసిస్తుంది

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో నిజామాబాద్ రూరల్ బిజెపి అభ్యర్థి దినేష్ కులాచారి ప్రచారంలో పాల్గొన్న నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కు పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులు, బోనాలు తీసి యువకులు,రైతన్నలు దర్పల్లి మండల నాయకులు రామడుగు గ్రామస్తులు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ ధర్మపురి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ కరోనా సమయంలో ఉచితంగా ప్రతీ ఒక్కరికీ టీకాలు ఇచ్చారన్నరు. ఆయుష్మాన్ భారత్ కింద ఐదు లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయడం చేశారని.. ఒక్క రూపాయి అవినీతి లేకుండా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు, రైతన్నలకు సబ్సిడీ రూపంలో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కబ్జాలకోరు తన ఆస్తులు పెంచుకుంటూ అభివృద్ధి మాత్రం చేయకుండా నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకుండా హైదరాబాద్ ఇతర జిల్లాలలో తన ఆస్తులు పెంచుకోవడానికి మాత్రమే ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారన్నారు. మండలంలోని రామడుగు, మైలారం, చల్లగరిగే, దుబ్బాక, రేకులపల్లి, డిబి తాండ, దమ్మన్నపేట్,గోవింద్ పల్లి, ధర్పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిచ్పల్లి ఎంపీపీ గద్దె భుమన్న, బిజెపి ధర్పల్లి మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్క గంగారెడ్డి ,మహిపాల్ యాదవ్, పాల్దే గంగాదాస్, రాజేందర్ గౌడ్, చిలుక మహేష్, చెలిమెల నవీన్,నరేష్ గౌడ్, సదానంద్ గౌడ్, సాగర్ గౌడ్, సేవాలాల్, రాజశేఖర్ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

- వినయ్ రెడ్డిని గెలిపించండి
- మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ వాన్

**ఆర్మూర్, విశాల భారతి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తామని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అన్నారు. ఈ మేరకు వినయ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో పోటీలో ఉన్న బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒకటేనని, ఈ మూడు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి కాబట్టి ఓటర్లు ఆలోచించి కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ శ్రావణ్ గార్డెన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని పోలింగ్ బూత్ స్థాయి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంఐఎం కాంగ్రెస్ ఓట్లను చీల్చడానికి బీఆర్ఎస్, బిజెపికి మద్దతు ఇస్తుంది కాబట్టి మైనార్టీలతో పాటు అన్ని వర్గాల వారు చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ వినయ్ రెడ్డిగా భావించి బూత్ స్థాయిలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూత్ కమిటీ సభ్యులు పోలింగ్ రోజు అతి జాగ్రత్తగా వ్యవహరించాలని, స్వచ్ఛమైన వినయ్ రెడ్డిని గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అదే ఊపులో మహారాష్ట్రలో సైతం గెలుస్తామని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి రాజీనామా చేసిన నాయకులు కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ రోజు ప్రతి ఒక్క ఏజెంట్ పోలింగ్ బూత్ లో చాలా జాగ్రత్తగా ఉండవలెనని అన్నారు. వివిధ పార్టీల నాయకులు మిమ్మల్ని ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రతినిధులు డాక్టర్ అంజలి, జహర్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ధర్మపురి సంజయ్, కాంగ్రెస్ నాయకులు, ఏఐసీసీ పీసీసీ ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్

**ఆమనగల్లు, విశాల భారతి :** రాష్ట్రంలో వరుసగా మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడుతుందని, కల్వకుర్తిలో మరో మారు గెలుపు ఖాయం అని జైపాల్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని, ప్రతి గడప కేసిఆర్ పాలన కోరుకుంటున్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100సీట్లతో ప్రభుత్వం ఏర్పడడం ఖాయం అని అన్నారు. శుక్రవారం ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోటగిరియాదవ్ ఆధ్వర్యంలో జైపాల్ యాదవ్ సుమారు 15మంది యాదవులకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో రోజురోజుకు బిఆర్ఎస్ సైన్యం పెరుగుతుందని.. కాంగ్రెస్,బీజేపీలు ఖాళీ అవుతున్నాయని అన్నారు. మరో సారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, ఏనుముల రమేష్, తోట కృష్ణ, తోట శివ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో మాకు గుర్తింపు లేదు

- టికెట్ ఆశించి భంగపడ్డ వర్రీ తులసిరామ్



**చేవెళ్ల, విశాల భారతి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్ చేవెళ్ల బిజెపి ఎమ్మెల్యే టికెట్ తనకేనని బిజెపి పెద్దలు చెప్పడంతో గత కొంత కాలంగా చేవెళ్ల బిజెపి పార్టీని శాయశక్తుల బలోపేతానికి కృషి చేశానని అన్నారు. చేవెళ్ల కాదు కంటోన్మెంట్ లో మీకేనని బిజెపి పెద్దలు సూచన మేరకు కొన్ని రోజులు కేంద్రంలో బిజెపి చేస్తున్న మంచి పనులను గడపగడప తిరిగి ప్రజల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని.. రాష్ట్ర పెద్దలు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించడంలో మాకు ఏ నియోజకవర్గంలో టికెట్ ఇవ్వలేదని ఆవేదన చెందారు. ఎమ్మెల్యే టికెట్ మాకే వస్తుంది అని ఆశించిన ఆఖరి నిమిషంలో బీఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన కేఎస్ రత్నంకు టికెట్ ఇవ్వడం జరిగిందని పార్టీ పెద్దలు సరైన అభ్యర్థులను గుర్తించలేకపోయారని అన్నారు. నియోజకవర్గంలోని మా వెంట తిరిగిన నాయకులకు సరైన గుర్తింపు ఇప్పుడు ఇవ్వడం లేదని త్వరలో మా నాయకులు మా క్యాడర్ తో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు.



## అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని బిఆర్ఎస్ నాయకులు

- జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్

**చిగురుమామిడి, విశాల భారతి:** చిగురుమామిడి మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీలో నిస్వార్థమైన, పనిచేసిన ఉద్యమ కారులకు గుర్తింపు లేదని ఉద్యమ ద్రోహులకు, పారచ్యుట్ లీడర్లకు, భజన పరులకు, చెంచగిరి చేసే వాళ్లతో నిండిపోయిందన్నారు. ఇలాంటి నాయకులకు అభివృద్ధి మీద చిత్త శుద్ధి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఉద్యోగాల కోసం కొచింగుల పేర, దరఖాస్తు పేర లక్షల రూపాయలు అప్పుల పాలైనరన్నారు. నిరుద్యోగ యువకులు, మహిళా పావలా వడ్డి రుణాలు లేక నిర్వీర్యం అవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ తెలంగాణ పోరాటంలో భాగస్వామ్యులైన సబ్బండ కులాలు, సకల జనులు మరో సామాజిక, ప్రజాస్వామ్య తెలంగాణ సాకారం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిదులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, గునుకుల రాజేశ్వర్ రెడ్డి బీసీ సెల్ ప్రెసిడెంట్ పొన్నం సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనకయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల రమేష్, అందే సురేష్, కవ్వంపల్లి సంజీవ్, కోనేటి రాములు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ముస్తాబాద్, విశాలభారతి:** ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల జిల్లాలో పకడ్బంది భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు అయిన గూడెం, నామాపూర్, ముస్తాబాద్, పోతుగల్, బదనకల్ గ్రామాలను సందర్శించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో క్రిటికల్ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేల తగిన బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేలా తోడ్పాటు అందించాలని అవగాహన కల్పించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బధనకల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ చేసారు. వాహన తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, ఎస్.ఐ శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## బీజేపీలో కొనసాగుతున్న చేరికలు

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి అధ్వర్యంలో చేరికలు కొనసాగుతున్నాయి. శుక్రవారం చేరికలు జరిగయి. డోంకేశ్వర్ మండలం గంగసరం గ్రామ మాజీ సర్పంచులు ముగ్గురు , మక్లుర్ మండలం అమ్రద్ కి చెందిన 4వార్డ్ సభ్యులు,వళ్ళబాపుర్ నుండి 30మంది అలాగే ఆర్మూర్ పట్టణ కేంద్రానికి చెందిన తిరుమల కాలనీ రిటైర్డ్ ఉద్యోగులు, దోబీ గాల్లి కి చెందిన రజక జేన సేవ సంఘం,అశోక్ నగర్ కి చెందిన పద్మశ్రీ యూత్, డిఫ్రెంట్ యూత్ జమ్మన్ చెట్టు కాలానికి చెందిన గంగ పుత్రలు ,పత్తెపుర్ నుండి బిఅర్ఎస్ నుండి సీనియర్ నాయకులు ఏనుగుల నాగరాజ్, ప్రస్తుత ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి వారి అనుచరులతో రాకేష్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి పాలనకు ముగింపు పలకడం కోసం అందరూ కలిసి రావాలని కోరారు. రామ పాలన కోసం బీజేపీ కి ఓటు వేయాలని అందరికీ పథకాలు చేర్చే బాధ్యత తనది ఆని గెలిచిన ఏడాది లోపు ఇండ్ల నిర్మాణం చేపడతాం అని బి అర్ ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి కి ఓట్లు వేసి మోస పోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బీజేపీ అసెంబ్లి కన్వీనర్ పాలిపూ రాజు, కంచెట్టి గంగాధర్ తదితరులు పాల్గోన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారం

**మందమర్రి టౌన్, విశాల భారతి:** పట్టణంలోని 20వ వార్డులో మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో మహిళకు ప్రతినెల 2500 రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత పింఛన్లు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్ర ఆంజనేయులు గౌడ్, కడారి వీరస్వామి, రెండ్ల నరసింహ సొతుకు ఉదయ్, వెల్ది సాయి కృష్ణ, శ్రీరామోజు సాయి, వి రాకేష్, బండారి శ్రీనివాస్ గౌడ్, శ్రీనాథ్, జగదీష్, కల్యాడపు కల్యాణ్, బెల్లి, రావుల శ్రీనివాస్,నోముల పోచ గౌడ్, ఆకుదారి శ్రీనివాస్, సొప్పరి రాజ్ కుమార్, సుంకరి ప్రకాష్ రావు, లక్ష్మీ దాస్, సన్నీ, పోచంపల్లి లక్ష్మి, చంద్రకళ, రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దల ఆత్మీయ సమావేశం

**మందమర్రి టౌన్, విశాల భారతి:** ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో మందమర్రి పట్టణ మార్కెట్ లోని ఆస్రా మజీద్ సమీపంలో శుక్రవారం నమాజ్ అనంతరం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందమర్రి పట్టణ ముస్లిం మత పెద్దలు చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ లతీఫ్, గులాం, అజాం మొయిలీ సాహేబ్, అబ్బాస్, పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, మేడిపల్లి సంపత్, ముస్తఫా, పాష, తాజ్, ఇమ్రోజ్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.





# 'కోటబొమ్మాళి పీఎస్ థ్రిల్ చేస్తుంది

## వరలక్ష్మీ శరత్ కుమార్

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో 'అర్జున ఫల్గుణ' ఫేమ్ తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా వరలక్ష్మీ శరత్ కుమార్ మీడియా మిత్రులతో ఇలా ముచ్చటించారు. ''నా కెరీర్‌లో ఎక్కువ పోలీస్ క్యారెక్టర్స్ వస్తున్నాయి. తమిళంలో చాలా చేశాను కానీ.. తెలుగు ఆడియెన్స్‌కు మాత్రం ఫస్ట్ టైమ్ పోలీస్ గెటప్‌లో కనిపిస్తున్నా. ప్రస్తుతం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ ట్రెండ్ నడుస్తుంది. వాటిలో పోలీస్ ఆఫీసర్‌గానే కనిపించాలి. అయితే ప్రతి స్క్రిప్ట్ డిఫరెంట్‌గా ఉంటుంది. ఇది కూడా డిఫరెంట్‌గానే ఉంటుంది. తెలుగు ప్రేక్షకులకు కొత్తగా కనిపించాలని చాలా ట్రై చేస్తున్నా. నేను కథే హీరోగా భావిస్తా. ఇందులో శ్రీకాంత్ గారు ఒక పోలీస్ ఆఫీసర్, నేనొక పోలీస్ ఆఫీసర్. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది.. పోలీసులపై పొలిటికల్ ప్రెజర్ ఏ విధంగా ఉంటుందనేది ఈ మూవీ కాన్సెప్ట్. క్యాట్ అండ్ మౌస్ గేమ్‌లా థ్రిల్ చేసేలా సినిమా ఉంటుంది. స్క్రిన్‌ప్లే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఇప్పుడు ఎలక్షన్ టైమ్‌లో రావడం మరింత ఆసక్తికరంగా ఉంటుంది. ఓటు గురించి అవగాహన కల్పించేలా లైన్ కూడా ఉంటుంది. 'నాయట్టు'కి రీమేక్ అయినా.. దానికి దీనికి చాలా మార్పులు చేశారు. ఇందులో నా క్యారెక్టర్ బాగా పెంచారు. ఈ చిత్రంలో నాకు స్మోకింగ్ చేయడం ఛాలెజింగ్‌గా అనిపించింది. ఇప్పటివరకూ ఏ సినిమాలోనూ ఇలాంటి సీన్ చేయలేదు. అందుకే ఛాలెజింగ్‌గా అనిపించింది. క్యారెక్టర్‌కి ఆ సీన్ కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది. యాక్షన్ కంటే మైండ్ గేమ్ ఎక్కువగా ఉంటుంది. పొలిటికల్ సిస్టమ్, పోలీస్ సిస్టమ్ గురించి చూపించాం కానీ.. ఏ పార్టీకి సంబంధం ఉండదు. లింగిడి లింగిడి పాటకు మంచి రెస్పాన్స్ రావడం సంతోషంగా ఉంది. దర్శకుడు తేజ మార్ని చాలా క్వాలిటీగా తీశారు. మంచి క్యారెక్టర్స్ చేయడమే నా గోల్. వరలక్ష్మీ చాలా డిఫరెంట్‌గా చేసిందని ప్రేక్షకులు అనుకోవాలనుకుంటా. లేడీ ఓరియంటెండ్ సినిమాలతో పాటు క్యారెక్టర్ నచ్చితే ఎలాంటి మూవీలోనైనా నటించడానికి రెడీ. సంక్రాంతికి నేను నటించిన హనుమాన్ విడుదలవుతోంది. కన్నడలో సుదీప్‌తో కలిసి మ్యాక్స్ చిత్రంలో నటిస్తున్నా. మరికొన్ని ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. త్వరలోనే అనౌన్స్‌మెంట్స్ వస్తాయి.



# ట్రైలర్ తో రీ-సౌండ్ క్రియేట్ చేస్తోన్న సౌండ్ పార్టీ

ఇటీవల కాలంలో ట్రైలర్, సాంగ్స్ సినిమా సక్సెస్ ని ముందే చెప్పేస్తున్నాయి. అలాంటి హిట్ సాంగ్స్ తో ఇప్పటికే టాలీవుడ్ లో మంచి బజ్ క్రియేట్ చేసిన `సౌండ్ పార్టీ` చిత్రం ట్రైలర్ గురువారం విడుదలైంది. రెండున్నర నిమిషాల నిడివిగల ఈ ట్రైలర్ మొదటి నుండి ఎండింగ్ వరకు అదిరిపోయే పంచు డైలాగ్స్ తో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా హీరో వీజే సన్నీ, శివన్నారాయణ కు మధ్య వచ్చే డైలాగ్స్ క్రేజీ గా ఉంటూ యూత్ ని ఎట్రాక్ట్ చేస్తున్నాయి. అందుకు మచ్చుతునకే ``ప్రస్తుతం యూత్ అంతా జియో , ఓయో మీదే నడుస్తోంది అంటూ శివన్నారాయణ చెప్పిన డైలాగ్. వీరితో పాటు ఇందులో సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృథ్వీ ఇంకా ప్రస్తుతం టాలీవుడ్ లో మంచి కమెడియన్స్ పేరు తెచ్చుకున్న వాళ్లంతా ఈ చిత్రంలో కనిపిస్తున్నారు. మోహిత్ రెహమానికి మ్యూజిక్ , శ్రీనివాస రెడ్డి సినిమాటోగ్రఫీ బాగా కుదిరినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ప్రస్తుతం ఫ్యామిలీ అండ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు ..ఇవ్వన్నీ దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సింగిల్ లైన్ పంచ్ డైలాగ్స్ తో, మంచి కాస్టింగ్స్ తో అన్ని వర్గాల ప్రేక్షకులను టార్గెట్ చేస్తూ సౌండ్ పార్టీ చిత్రాన్ని ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తీర్చి దిద్దినట్లు ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన `సౌండ్ పార్టీ` చిత్రంలో వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఇప్పటికే సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తించిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది.

# పర్ఫ్యూమ్' చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి పెద్ద విజయాన్ని అందించాలి



స్మెల్ బేస్డ్ థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో ఇంత వరకు ఏ సినిమా రాలేదు. అలాంటి ఓ కొత్త కాన్సెప్ట్‌తో 'పర్ఫ్యూమ్' అనే చిత్రం రాబోతోంది. శ్రీమాన్ మూవీస్ ప్రజెంట్స్, మిత్రా మూవీ మేకర్స్, ఫరెవర్ ఫ్రెండ్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో చేనాగ్, ప్రాచీ థాకర్ జంటగా నటించారు. జే.డి. స్వామి దర్శకత్వంలో తెరకకెక్కగా.. జె.సుధాకర్, శివ.బి, రాజీవ్ కుమార్.బి, లావురి శ్రీనివాస్, రాజేంద్ర కనుకుంట్ల, శ్రీధర్ అక్కినేని (అమెరికా) లు సంయుక్తంగా ఈ "పర్ఫ్యూమ్" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజయ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని నవంబర్ 24న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ క్రమంలో ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్‌ను చిత్రయూనిట్ ఘనంగా సత్కరించింది. అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎస్ విష్ణుమూర్తి గారు, ఐఆర్ఎస్ మురళీ మోహన్ గారు, గ్రీన్ హార్స్ కంపెనీ అధినేతి ప్రవీణ్ రెడ్డి గారు, ఆచార్య భట్టు రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. అనంతరం చిత్రయూనిట్ మాట్లాడింది. ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ.. 'నేను ఇప్పటి వరకు 3700 పాటలు రాశాను. ఈ రోజు నా గురించి, నా మీద పాట రాశారు, పాడారు. నాకు బహుమతిగా ఆ పాటను ఇచ్చిన టీంకు థాంక్స్. ఆస్కార్ వచ్చిన ఆ మూమెంట్‌ను మళ్లీ చూడటంతో ఎమోషనల్ అయ్యాను. జేడీ ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. నేను రాసిన పాటకు ఎంతో చక్కటి బాణీలను అజయ్ అందించారు. కెమెరామెన్ అద్భుతంగా తీశారు. జేడీ మనసును దర్శించిన నేత్రమే కెమెరా మెన్. ఇందులో ఓ పాటకు కొరియోగ్రఫీ చేసిన నా సతీమణి సుచిత్రకు ఆల్ ది బెస్ట్. ఆచార్య ఆత్రేయ పాటలు, శైలి, రీతి, ప్రవర్తనే నా జీవితంలో పరిమళం. దర్శక నిర్మాతలకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. ఈ చిత్రానికి ప్రేక్షకులు ఆదరించి పెద్ద విజయాన్ని అందించాలి' అని అన్నారు. డైరెక్టర్ జే.డి. స్వామి మాట్లాడుతూ.. 'కొత్తదనం, కొత్త పాయింట్‌తో సినిమా చేస్తే కచ్చితంగా మంచి ప్రతిఫలం వస్తుంది. ఆ సుగంధం కచ్చితంగా వ్యాపిస్తుంది. నా గురువు చంద్రబోస్ గారే నాకు స్ఫూర్తి. నవంబర్ 24న మా చిత్రం రాబోతోంది. అందరూ థియేటర్లో చూసి ఆశీర్వదించండి' అని అన్నారు.

# పొలిటీషియన్ గెటప్‌లో డైరెక్టర్ అనీల్ రావిపూడి



టాలీవుడ్‌లో తనదైన గుర్తింపు సంపాదించుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ అనీల్ రావిపూడి. ఇప్పుడు ఆయనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అనుకోని విధంగా అనీల్ రావిపూడి తీసుకున్న ఈ నిర్ణయం ఆయన అభిమానులను, సినీ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఆయన సీక్రెట్‌గా సినిమా ఏమైనా డైరెక్ట్ చేస్తున్నారా? దానికి సంబంధించిన టీజర్ అదేనా..లేక అనీల్ రావిపూడి యాక్టింగ్ వైపు మొగ్గు చూపుతున్నారా అనేలా ఆ వీడియో ఉంది. అసలు డైరెక్టర్ ఏం చెప్పాలనుకుంటున్నారు? వీడియో చాలా గ్రాండ్‌గా ఉంది. ఇప్పుడు నెట్టింట తెగ హల్ చల్ చేస్తోంది. కెమెరాను చూస్తూ అనీల్ రావిపూడి చాలా గంభీరంగా మాట్లాడుతున్నారు. మేకింగ్‌కి సంబంధించిన సలహానిస్తున్నారు. ఈ వీడియోలో ఆయనొక రాజకీయ పార్టీ గురించి ప్రస్తావించారు. ఇది అందరిలో గందరగోళాన్ని కలిగిస్తూనే నెట్టింట చాలా వేగంగా వైరల్ అవుతుంది. ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ వీడియోలో దర్శకుడు ఏం చెప్పాలనుకున్నారనే దానిపై స్పష్టత లేదు. అయితే ప్రేఓకులు ఈ వీడియో వెనుకున్న రహస్యాన్ని కనుగొనాలనే ఆసక్తితో ఉన్నారు. తెలుగు ఓటీటీ మాధ్యమం ఆహాతో అనీల్ రావిపూడి పొలిటికల్ మూవీని చేస్తున్నారా లేక ఆహా నిర్మాణంలో అనీల్ రావిపూడి నటించబోతున్నారా? అంటూ సోషల్ మీడియాలో ఈ వీడియో స్ప్రెడ్ అవుతుంది.



# గ్లామరస్ లుక్‌లో శ్రీలీల

సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన రెండేళ్లలోనే స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ఈ అమ్మడి యొక్క మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా అదృష్టం బాగుండి వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం ఆమె చేస్తున్న, కమిట్ అయిన సినిమాలు దాదాపుగా పది ఉన్నాయి అంటూ సమాచారం అందుతోంది. చిన్న వయసులోనే పెద్ద హీరోలతో నటించే అవకాశం వచ్చినా కూడా కాదు అనకుండా నటించేస్తున్న శ్రీలీల తాజాగా భగవంత్ కేసరి సినిమాలో కీలక పాత్రలో నటించి గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు ఇలాంటి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు చేయగలను అంటూ తన నటన తో నిరూపించుకుంది అంటూ విమర్శకులు ప్రశంసలు కురిపించారు. ఇక అందాల ఆరబోత విషయంలో ఈ అమ్మడు డబుల్ ధమాకా అనడంలో సందేహం లేదు. సినిమాల్లో అందాల ఆరబోత చేయడంతో పాటు, సోషల్ మీడియాలో కూడా రెగ్యులర్ గా ఈ అమ్మడు అందాల ఆరబోత చేస్తూ తన అభిమానులకు మరియు ఫాలోవర్స్ కి నెటిజన్స్ కి కన్నుల విందు చేస్తుందని పలు సందర్భాల్లో నిరూపితం అయ్యింది. తాజాగా బ్లాక్ చీర కట్టుతో నడుము అందాలు చూపిస్తూ కవ్విస్తోన్న ఫోటోలను షేర్ చేసింది. నడుము అందాన్ని చూపించి చూపించకుండా చూపిస్తూ ఉన్న శ్రీలీల అందాన్ని చూస్తూ ఉంటే పిచ్చెక్కి పోతుంది అంటూ కొందరు ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందాల విందు చేస్తే ముందు ముందు మరింతగా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా శ్రీలీల నిలవడం ఖాయం. అలాగే ఈమె అందాల ఆరబోత కే భారీ గా పారితోషికం ఇచ్చేందుకు దర్శక నిర్మాతలు ముందుకు వస్తారు అంటున్నారు. ఇక ఈ అమ్మడు త్వరలో ఆదికేశవ సినిమాతో మెగా హీరోతో రాబోతున్న విషయం తెల్సిందే. ఇక సంక్రాంతికి గుంటూరు కారం సినిమా తో రాబోతుంది.

# 'సైరన్' టీజర్ విడుదల



జయం రవి కథానాయకుడిగా నటిస్తోన్న తాజా చిత్రం 'సైరన్'. హెమ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సుజాత విజయ్ కుమార్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆంటోని భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు విడుదల చేశారు. కోలీవుడ్‌లో వరుస విజయాలతో సెన్సేషన్ క్రియేట్ చేస్తోన్న జయం రవి మరోసారి 'సైరన్' వంటి డిఫరెంట్ చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. ఆయన ఇందులో సరికొత్తగా తొలిసారి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో కనిపించనున్నారు. 'సైరన్' సినిమాపై అనౌన్స్‌మెంట్ రోజు నుంచి ఎక్స్‌పెక్టేషన్స్ పెరుగుతోంది. సైరన్‌తో వెళ్లే అంబులెన్స్, జయం రవి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో ఖైదిగా కనిపించటం క్యూరియాసిటీని పెంచాయి. పెరోల్‌పై జయం రవి జైలు నుంచి బయటకు వచ్చే సీన్ ద్వారా హీరో క్యారెక్టర్‌ను రివీల్ చేశారు మేకర్స్. టీజర్‌లో ప్రధానంగా రెండు పాత్రల మధ్య నడిచే కథ ఇదని చూపించారు. ఖైది పాత్రలో జయం రవి నటిస్తుండగా, పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాత్రలో కీర్తి సురేష్ నటిస్తున్నారు. సినిమాలో డ్రామా, ట్విస్టులు, టర్నులు చూస్తుంటే ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింత పెంచుతున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.